

# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290




ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 49 వెల : 4 పేజిలు : 08 గురువారం 18 - 06 - 2026




## ఓటమి నాలో కసి పెంచింది

- మంగళగిరి అభివృద్ధిపై లోకేష్ భావోద్వేగం
- మంగళగిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దుతానన్న లోకేష్
- జగన్ బెంగళూరులో కాకుండా ఏపీలో నివసిస్తే వాస్తవాలు తెలుస్తాయని చురక
- జగన్ ఎన్ని జన్మలెత్తినా డీఎస్పీని ఆపలేరని వ్యాఖ్య
- కావాలనే వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని ఆరోపణ

## రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా 2.20 లక్షల మందికి పింఛన్లు

- వితంతువులకు గుడ్ న్యూస్ చెప్పిన ఏపీ ప్రభుత్వం
- కొత్తగా 2.20 లక్షల మంది వితంతువులకు పింఛన్లు
- ప్రతి నెలా రూ. 4 వేల పింఛన్
- మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నామన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- అర్హులైన మహిళలకు రాబోయే ఒకటి రెండు నెలల్లో ప్రతి నెలా రూ. 4 వేల చొప్పున పింఛన్లు



**వార్త వేకువ , అమరావతి, జూన్ 17 :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతు మహిళలకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా 2.20 లక్షల మందికి వితంతు పింఛన్లను మంజూరు చేయనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు. అర్హులైన మహిళలకు రాబోయే ఒకటి రెండు నెలల్లో ప్రతి నెలా రూ. 4 వేల చొప్పున పింఛను అందించేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఏపీలో ప్రస్తుతం 62.34 లక్షల మందికి సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్నామని, ఇందుకోసం ఏటా రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధికంగా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని స్పష్టం చేశారు. పింఛను తీసుకునే భర్త చనిపోతే, భార్యకు తక్షణమే 'స్పౌజ్ కేటగిరీ' కింద పెన్షన్ బదిలీ చేస్తున్నామని, దీనివల్ల ఇప్పటికే 2.45 లక్షల మందికి లబ్ధి చేకూరిందని చెప్పారు.పింఛన్ల తొలగింపుపై విపక్షాలు చేస్తున్న విమర్శల్లో - మిగతా 2 లో

## 'దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలి'



- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమాని నిరంజన్‌ను పరామర్శించిన పవన్
- హనుమకొండ పర్యటనకు సహకరించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు
- తెలంగాణ పోలీసు శాఖకు, అధికారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన పవన్
- తెలంగాణ ప్రజలు చూపిస్తున్న ప్రేమను జీవితాంతం గుర్తుంచుకుంటానని ట్వీట్
- నిరంజన్ ధైర్యం, ఆత్మవిశ్వాసం స్ఫూర్తిదాయకమని ప్రశంసలు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 17 :** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న అభిమానిని పరామర్శించేందుకు ఆయన ఈరోజు వరంగల్ జిల్లా హనుమకొండకు వెళ్లారు. పర్యటన ముగిసిన అనంతరం, తనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు - మిగతా 2 లో



## పవన్ కల్యాణ్ గారు.. సీబీఐ విచారణకు ఆదేశించండి

- అంబటి రాంబాబు
- సాయికృష్ణను లాకప్ డెత్ చేశారన్న అంబటి
- పోలీసులు హత్య చేసి శవాన్ని మాయం చేశారని ఆరోపణ
- పవన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్న

**వార్త వేకువ , అమరావతి, జూన్ 17 :** 23 ఏళ్ల యువకుడు గాదె సాయికృష్ణను లాకప్ డెత్ చేశారని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. "సాయికృష్ణను పోలీసులు హత్య చేసి శవాన్ని - మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు

- ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో వర్షాభావం
- ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 12 రాష్ట్రాలపై ఎల్ నినో ప్రభావం
- ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన కేంద్ర వ్యవసాయ మంత్రి
- ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన



**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 17 :** రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం - మిగతా 2 లో



## ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

- ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సులో ప్రధాని మోదీపై ట్రంప్ ప్రశంసలు
- మోదీ ప్రశాంతంగా, కూల్‌గా ఉంటారని వ్యాఖ్య
- నిర్ణయాలు తీసుకోవడంలో మోదీ ఒక 'టోటల్ కిల్లర్' అని కొనియాడిన ట్రంప్
- మోదీ-ట్రంప్ భేటీ కోసం ఎదురుచూస్తున్నామన్న అమెరికా రాయబారి

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 17 :** ఫ్రాన్స్‌లో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని - మిగతా 2 లో

## 'ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం'



- ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక
- అమెరికా-ఇరాన్ ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు
- ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదన్న అమెరికా అధ్యక్షుడు
- ఇరాన్ ప్రవర్తనపై కూడా ఘాటు వ్యాఖ్యలు
- ఫ్రాన్స్‌లో జీ7 సదస్సు సందర్భంగా వ్యాఖ్యలు

**వార్త వేకువ ,ఢిల్లీ, జూన్ 17 :** అమెరికా-ఇరాన్ మధ్య నెలల తరబడి కొనసాగిన ఉద్రిక్తతలకు ముగింపు పలికే ఒప్పందం కుదిరే దశలో ఉన్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఒప్పంద ముసాయిదా తనకు నచ్చకపోతే ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభిస్తామని - మిగతా 2 లో




## అంతరిక్షంలోకి భారత సంతతి వ్యోమగామి

- 240 రోజుల పాటు యాత్ర
- తొలి అంతరిక్ష యాత్రకు సిద్ధమైన భారత సంతతి వ్యోమగామి అనిల్ మీనన్
- జులై 14న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పయనం
- సుమారు 8 నెలల పాటు కొనసాగనున్న యాత్ర
- భార్య అన్నా మీనన్ కూడా నాసా వ్యోమగామే

## హైదరాబాద్ డెంటల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

- 12 మంది విద్యార్థులపై కేసు
- హైదరాబాద్ డెంటల్ కాలేజీలో జూనియర్లపై ర్యాగింగ్
- 12 మంది సీనియర్ విద్యార్థులపై కేసు నమోదు
- ఆరుగురు విద్యార్థులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసిన కాలేజీ
- ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపల్ హెచ్చరిక



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 17 :** హైదరాబాద్‌లోని ప్రభుత్వ డెంటల్ కళాశాలలో ర్యాగింగ్ కలకలం రేపింది. తమ జూనియర్ విద్యార్థులను వేధించారనే ఆరోపణలపై 12 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనతో నగరంలోని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతం - మిగతా 2 లో




## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ

- కాగితాలపై కాదు క్షేత్రస్థాయిలో చూపించాలన్న హరీశ్ రావు
- తెలంగాణ పరిధిలో ముంపు ప్రాంతాలను ఆదుకుంటామన్న పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ
- పీపీఏ రక్షణ హామీ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్న హరీశ్ రావు
- ఇచ్చిన హామీ ఫైళ్లకే పరిమితం కాకుండా చూడాలని విన్నపం

## తెలంగాణలో ఆగని వడగాల్పులు



- తెలంగాణలో జూన్ 20 వరకు కొనసాగనున్న పొడి వాతావరణం
- ఉత్తర, తూర్పు జిల్లాలకు మూడు రోజుల పాటు వడగాల్పుల హెచ్చరిక
- సూర్యాపేట జిల్లా మోతేలో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- హైదరాబాద్, భద్రాచలం వరకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 17 :** తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ, ఎండల తీవ్రత నుంచి ప్రజలకు ఇప్పుడిప్పుడే ఉపశమనం లభించే సూచనలు కనిపించడం లేదు. జూన్ 20వ తేదీ వరకు రాష్ట్రంలోని మెజారిటీ ప్రాంతాల్లో పొడి వాతావరణమే - మిగతా 2 లో

## తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం ఉంది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- ఇక్కడ మంచి నాయకత్వ లక్షణాలు ఉంటాయన్న రేవంత్
- ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 17 :** విద్యారంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రంలో 24 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉంటే అందులో 27 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వారందరికి ఈ ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను అంకితం ఇస్తున్నట్లు ప్రకటించారు.అంతకుముందు రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అక్కడికి హెలికాప్టర్‌లో చేరుకున్న సీఎం తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో మొదటగా పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. వారితో ముచ్చటించారు.ప్రభుత్వ పాఠశాలల్లోని 27 లక్షల మంది విద్యార్థులకు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ గొప్ప స్ఫూర్తినిస్తుందని విశ్వసిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో, రంగుల గోడల్లోనో లేదని తరగతి గదుల్లో మాత్రమే ఉందన్నారు. ఈరోజు విద్యపై చేసేది ఖర్చు కాదని భవిష్యత్ పెట్టుబడి అని పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రజాప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు.ప్రభుత్వ పాఠశాలల్లో - మిగతా 2 లో

# సంపాదకీయం

## భారత నౌకలపై దాడులా?



ప్రపంచానికి పీడలా పరిణమించిన అమెరికా... భారత్ వస్తున్న నౌకలపై తన ప్రతాపాన్ని చూపటం మొదలెట్టింది. మంగళవారం ఒమన్ తీరంలో 24 మందితో వెళ్లే నౌకపై క్షిపణి ప్రయోగించటంతో ముగ్గురు నావికులు మరణించారు. వారిలో ఒకరు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన పట్నాల సురేష్ అనే చీఫ్ మెరైన్ ఇంజినీర్. అంతకుముందు రోజు సైతం భారత్‌కు వస్తున్న మరో నౌకపై ఇలాగే దాడి జరగ్గా, అందరూ క్షేమంగా బయట పడగలిగారు. ఆ రెండు నౌకలూ భారత్‌కు చెందినవని తెలిసే ఉద్దేశపూర్వకంగా దాడి చేశా రని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ రెండు ఉదంతాల్లోనూ ఒమన్ సైన్యం మన నావికుల్ని ఆదుకుంది. తమ నిషేధాన్ని ధిక్కరించి ఇరాన్‌నుంచి చమురు కొనుగోలు చేసి వెళ్తుండటంవల్లే దాడులు చేశామని అమెరికా సైనిక దళం పశ్చిమాసియా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కాం) అంటున్నది. ఒకపక్క భారత ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రాణ మిత్రుడని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతారు. మనతో వాణిజ్య ఒప్పందం కోసం వెంపర్లాడతారు. కానీ భారత్‌కొస్తున్న వాణిజ్య నౌకలను ధ్వంసం చేస్తారు. అసలు రెండు దేశాల మధ్య కుదిరే వాణిజ్య లావాదేవీలపై, సంబంధం లేని మూడో దేశం ఆంక్షలు విధించటమేమిటి? మనం ఎవరి దగ్గర కొనాలో, కొనకూడదో చెప్పడానికి ట్రంప్ ఎవరు?.దాడులు జరిగిన ప్రాంతం అమెరికాకు సరిహద్దేమీ కాదు. ఆ నౌకల గమనంవల్ల దానికి కలిగే ముప్పేమీ లేదు. అయినా ఖండాంతరాలు దాటి, వేల మైళు ఈవలకొచ్చి విధినిషేధాలు పెట్టడం వింత కాదా? ఒక్క సెంట్‌కాం మాత్రమే కాదు... భూగోళమంతటా వేర్వేరు పేర్లతో అమెరికా పహారా కాస్తోంది. ఆఫ్రికాలో 'ఆఫ్రికాం', ఇండో--పసిఫిక్‌లో 'ఇండోపాకాం', యూరప్‌లో 'ఈయూకాం', ఉత్తరమెరికాలో 'నార్త్ కాం' పేరిట సైన్యాల్ని దించి, క్షిపణులు గురిపెట్టి, యుద్ధ విమానాలు మోహరించి, అక్కడక్కడ అణు బాంబులు పోగేసి దేశాలపై పెత్తనం చలాయిస్తోంది. ఈ లక్షలాదిమంది సైన్యాన్ని పోషించటం కోసం అడ్డగోలు సుంకాలతో, వేరే దేశాలకు భారీనష్టం కలిగే వాణిజ్య ఒప్పందా లతో చెలరేగిపోతోంది. చిత్రమేమంటే... ఒక్కటంటే ఒక్క దేశం 'నీకిక్కడేం పని?' అని అమెరికాను ప్రశ్నించలేకపోతోంది. తాజా దాడుల తర్వాత మన దేశం గట్టిగా స్పందించింది. అమెరికా చార్జ్ డీ ఎఫైర్స్ జాసన్ మీక్స్‌ను పిలిపించి, 'దౌత్యపరమైన నిరసన' తెలిపింది. అందరూ ముక్తకంఠంతో నిరసిస్తేనే ఈ దుర్మార్గం ఆగుతుంది.అక్రమంగా యుద్ధానికి దిగి, శాంతి ఒప్పందానికి రావాలని ఇరాన్‌ను ట్రంప్ బెదిరి స్తున్నారు. ప్రపంచంలోనే ఎదురులేనిదని గప్పాలు కొట్టుకున్న మిలిటరీ హెలికాప్టర్ అపాచేను అది కూల్చేయటంతో గత మూడు రోజులుగా దాడులు, ప్రతిదాడులతో పశ్చి మాసియా దద్దరిల్లుతోంది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ బహ్రెయిన్, కువైట్‌లలోని అమెరికా స్థావరాలపై దాడులు చేసింది. తమ దాడి ఆత్మరక్షణ అని అమెరికా చెప్పు కోవటం సిగ్గుచేటు. ట్రంప్ వచ్చాక అమెరికా రక్షణ శాఖ పేరునే యుద్ధశాఖ అని మార్చాక, అందులో 'ఆత్మరక్షణ' ప్రసక్తి ఎక్కడ? అసలు తమ సరిహద్దులు దాటి వేల కిలోమీటర్ల ఆవలనున్న దేశాలపై దాడులు జరుపుతూ, దానికి ఆత్మరక్షణ అని పేరెట్టడం నయవంచన కాదా? వేరేవాళ్లపై యుద్ధానికి దిగుతూ, అందుకు పర్యవసానాలుండరాదని ట్రంప్ అత్యాశకు పోతున్నారు. స్వల్పకాలంలోనే ఇరాన్ కీలక చమురు క్షేత్రాలున్న ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటానని హెచ్చరికలు జారీచేస్తున్నారు.నాలుగో నెలలోకి ప్రవేశించిన ఈ యుద్ధంవల్ల ఇప్పటికే ప్రపంచ దేశాలన్నీ పెను సంక్షోభంలో కూరుకుపోయాయి. అమెరికా, ఇరాన్ పరస్పర దాడులతో ప్రపంచ చమురు మార్కెట్ ఒక్కసారిగా భగ్గుమంది. దాడులకు వెరవకుండా ఇరాన్ దీటైన జవాబివ్వటంతో అమెరికాకు ఎటూ పాలుబోవడం లేదు. నిజంగా ట్రంప్ అంటున్నట్టు ఖర్గ్ ద్వీపం జోలికిపోతే ఇది మరింత వికటించి, పరిస్థితులు ఇంకా క్షీణిస్తాయి. దురదృష్టమేమంటే, అమెరికాకు ఎవరూ నచ్చజెప్పే స్థితి లేదు. పటిష్టమైన వ్యవస్థలున్నాయనుకున్న ఆ దేశంలోనూ ఏ ఒక్కటీ ట్రంప్‌ను నియంత్రించలేకపోతోంది. అక్కడి ప్రజల్లో కదలికవచ్చి, ట్రంప్‌పై ఒత్తిళ్లు పెరగనంతకాలం ప్రపంచం ఇలా బిక్కుబిక్కుమని బతుకీడ్చక తప్పదు.

## 'దుర్గామాత ఆశీస్సులతో చల్లగా ఉండాలి'

**మొదటిపేజీ తరువాయి -** తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ చేశారు.కొన్ని రోజుల క్రితం హనుమకొండకు చెందిన నిరంజన్ అనే యువకుడు, తాను ఓ అరుదైన వ్యాధితో పోరాడుత ున్నానని, తన అభిమాన నటుడు పవన్ కల్యాణ్‌ను కలవడమే తన కోరిక అని పేర్కొంటూ ఓ వీడియో విడుదల చేశాడు. ఆ వీడియో పవన్ దృష్టికి చేరింది. దీంతో వెంటనే స్పందించిన ఆయన, అభిమాని ఆకాంక్షను నెరవేర్చాలని నిర్ణయిం చుకున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు నేరుగా హనువ ుకొండలోని నిరంజన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ నిరంజన్ ప్రదర్శిస్తున్న ధైర్యం, ఆత్మవిశ్వాసం తనను ఎంతగానో కదిలించిందని పవన్ పేర్కొన్నారు."అరుదైన వ్యాధితో చేస్తున్న పోరాటంలో నిరంజన్ అసాధారణ ధైర్యం, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న తీరు ఎంతో స్ఫూర్తిదా యకం. అతని మనోధైర్యం ప్రశంసనీయం.



నిరంజన్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించాను. భద్రకాళి అమ్మవారి ఆశీస్సులు అతనికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుం టున్నాను" అని పవన్ తన పోస్టులో వివరించారు.ఈ పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి, తనకు పూర్తి సహకారం అందించిన తెలంగాణ ప్రభుత్వానికి పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "నా వరంగల్, హనుమకొండ పర్యటనకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసు శాఖలోని ఉన్నతాధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.అదే సమయంలో తెలంగాణ ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయతలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారి అభిమానం తనకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుందని, వారి మమకారాన్ని జీవితాంతం తన హృదయంలో నిలుపుకొంటానని పవన్ భావోద్వేగంగా రాశారు. చివరగా "ప్రియమైన నిరంజన్.. నీ ధైర్యం నీ కష్టాలకంటే గొప్పది. త్వరలో నిన్ను సంపూర్ణ ఆరోగ్యంతో, చిరునవ్వుతో చూడాలని కోరుకుంటున్నాను" అంటూ అభిమానికి భరోసా ఇచ్చారు.

## ఓటమి నాలో కసి పెంచింది

**మొదటిపేజీ తరువాయి -** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన సొంత నియోజకవర్గమైన మంగళగిరిని అన్ని రంగాల్లో నెం.1గా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, గెలిచిన మొదటి రోజు నుంచే అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తున్నామని తెలిపారు.2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయినప్పుడు కలిగిన బాధ, ఆవేదన తనలో కసి పెంచిందని లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఆ కసితోనే ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నానని, 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజలు తనకు కొండంత అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల అంచనా వ్యయంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, భూగర్భ విద్యుత్ లైన్లు, తాగునీరు, గ్యాస్ పైప్ లైన్ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కృషితో కేంద్రం నుంచి అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వంద పడకల ఆసుపత్రి, పార్కులు, కమ్యూనిటీ భవనాలు, స్మశాన వాటికల అభివృద్ధి వంటి పనులు వేగంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై లోకేష్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "పులివెందుల ఎమ్మెల్యే బెంగళూరులో కాకుండా ఏపీలో నివసిస్తే వాస్తవాలు తెలుస్తాయి. ఆయన వారంలో మూడు రోజులు బెంగళూరు, ఒకరోజు తాడేపల్లి, మరో మూడు రోజులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. అందుకే ఆయనను 'బెంతహై' (బెంగళూరు, తాడేపల్లి, హైదరాబాద్) అని పిలవాల్సి వస్తోంది" అని ఎద్దేవా చేశారు. విజనరీకి, ప్రిజనరీకి చాలా తేడా ఉంటుందని, ప్రిజనరీ ఆలోచనలు ఎప్పుడూ జైలు చుట్టూనే తిరుగుతాయని విమర్శించారు. హోంమంత్రి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన లోకేష్, "గొడ్డలి బ్యాచ్‌కు మహిళలను గౌరవించే సంస్కారం లేదు" అని మండిపడ్డారు.డీఎస్సీ నోటిఫికేషన్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలను లోకేష్ తిప్పికొట్టారు. "జగన్ ఎన్ని జన్మలెత్తినా డీఎస్సీ ప్రక్రియను ఆపలేరు. కూటమి ప్రభుత్వం కేవలం 150 రోజుల్లోనే 16 వేల టీచర్ పోస్టులు భర్తీకి శ్రీకారం చుట్టింది. హారిజాంటల్ రిజర్వేషన్ గురించి అవగాహన లేని వైసీపీ నేతలే కోర్టుల్లో 240 కేసులు వేసి అడ్డుకుంటున్నారు. డీఎస్సీపై ఎప్పుడైనా, ఎక్కడైనా చర్చకు నేను సిద్ధం" అని సవాల్ విసిరారు. నిడమర్రు ఆర్వోబీని 18 నెలల్లో పూర్తి చేస్తామని, మంగళగిరిని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని లోకేష్ పునరుద్ఘాటించారు.

## తెలంగాణ భవిష్యత్ పునర్నిర్మాణం తరగతి గదుల్లోనే ఉంది

**మొదటిపేజీ తరువాయి -** విద్యపై ఇప్పటికీ కొంతమంది తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయన్న సీఎం వాటిని తొలగించేందుకే టీపీఎస్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామన్న ఆయన విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదని అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని నొక్కి చెప్పారు."తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 27 లక్షల మంది విద్యార్థులకు ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ గొప్ప స్ఫూర్తి. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ పునర్నిర్మాణం అద్దాల మేడల్లో, రంగుల గోడల్లోనో లేదు, తరగతి గదుల్లో మాత్రమే ఉంది. ఈరోజు విద్యపై చేసేది ఖర్చు కాదు, భవిష్యత్ పెట్టుబడి. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలి. ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు కూడా ప్రభుత్వ బడుల్లో చదివిన వారున్నారు'.ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలను పైలెట్ ప్రాజెక్టు కింద మోడల్‌గా తీసుకుని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా పునర్మించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామం తెలంగాణకే ఆదర్శం, స్ఫూర్తి అని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని, విద్యార్థుల్లో మంచి నాయకత్వ లక్షణాలు ఉంటాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని, ఐఏఎస్, ఐపీఎస్, సీఎం అయినవాళ్లు కూడా ప్రభుత్వ బడుల్లో చదివిన వారున్నారని తెలిపారు. గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారని ధ్వజమెత్తారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే తాము ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామన్న ఆయన త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు.ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే తనపై కొంత మంది విమర్శలు చేశారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామన్న ఆయన మెస్సీ డ్రగ్స్ ముఠా లీడర్ కాదు, ఆర్థిక నేరగాడు కాదని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే నెల రోజులకే చిరిగేవన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని తెలిపారు. విద్యాకిట్ల పంపిణీ కోసం రూ.680 కోట్ల టెండర్లతో పిలిస్తే అందులో రూ.2వేల కోట్ల స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అంటున్నారని పరోక్షంగా విమర్శలు గుప్పించారు. రూ.680 కోట్ల టెండర్లలో రూ.2 వేల కోట్ల స్కామ్ ఎలా సాధ్యమో చెప్పాలని అన్నారు. విద్యారంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని పునరుద్ఘాటించారు.టీపీఎస్‌ను ప్రారంభి ంచిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రాంగణంలో మొత్తం కలియతిరిగారు. ముందుగా కిచెన్‌లోకి వెళ్లారు. అక్కడి సిబ్బందితో కలిసి పూరీ చేశారు. అనంతరం అందరితో కలిసి ఫోటో దిగారు. తరగతి గదులను నిశితంగా పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు సంబంధించిన అన్ని వివరాలను క్షుణ్ణంగా తెలిపారు. టీపీఎస్‌ను కార్పొరేట్ స్కూల్ స్థాయిలో రూ.15 కోట్లతో ప్రభుత్వం నిర్మించింది. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్, క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, విద్యా కమిషన్ మాజీ ఛైర్మన్ ఆకునూరి మురళి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఇతరులు పాల్గొన్నారు.కొత్త తరానికి సరికొత్త అవకాశాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడూ చెప్తుంటారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విద్యకు పెద్దపీట వేసి, ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దాలని చెప్తుంటారని, భావితరాల కోసం ప్రభుత్వం ఫ్యూచర్‌సిటీ నిర్మాణాన్ని చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే యంగ్ ఇండియా స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్న ఆయన తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తామన్నారు. అత్యుత్తమ విద్య, వైద్యం నినాదంతో సీఎం ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణలో ఆగని వడగాల్పులు

**మొదటిపేజీ తరువాయి -** నెలకొంటుందని, రానున్న మూడు రోజుల పాటు ఉత్తర, తూర్పు జిల్లాల్లో వడగాల్పుల వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భారత వాతావరణ శాఖ ఐఎండీ విడుదల చేసిన తాజా నివేదికల ఆధారంగా ఈ హెచ్చరికలు జారీ అయ్యాయి.బుధవారం ఆదిలాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వడగాల్పులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జూన్ 17, 18, 19 తేదీల్లో ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ ప్రకటిం చింది. గడిచిన 24 గంటల్లో సూర్యాపేట జిల్లా మోతేలో అత్యధికంగా 43.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, ఖమ్మం జిల్లా ఏడుపాలెంలో 43.5 డిగ్రీలు, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్‌లో 43.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు హైదరాబాద్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు హైదరాబాద్, భద్రాచలం మీదుగా ప్రయాణిస్తున్నాయి. రానున్న 4-5 రోజుల్లో ఇవి రాష్ట్రంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి సానుకూల పరిస్థితులు ఉన్నాయని అధికారులు తెలిపారు. అయితే, ఉత్తర, మధ్య, తూర్పు జిల్లాల్లో రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడానికి జూన్ 20-21 వరకు సమయం పట్టవచ్చు. ఈ లోగా పలుచోట్ల సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో పాటు ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండదని, ఆ తర్వాత 2-3 డిగ్రీల మేర తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు.

## హైదరాబాద్ డెంటల్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం



**మొదటిపేజీ తరువాయి -** మరోసారి తెరపైకి వచ్చింది.ప్రభుత్వ డెంటల్ కాలేజీ విద్యార్థులు ప్రస్తుతం బస చేస్తున్న ఉస్మానియా మెడికల్ కాలేజీ హాస్టల్ ప్రాంగణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మొదటి సంవత్సరం బీడీఎస్ విద్యార్థులను సీనియర్లు శారీరకంగా, మానసికంగా వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుల్తాన్ బజార్ పోలీసులు 12 మంది విద్యార్థులపై తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన కాలేజీ యాజమాన్యం తక్షణ క్రమశిక్షణా చర్యలు చేపట్టింది. విచారణ పెండింగ్‌లో ఉండగానే, ఆరుగురు ఫైనల్ ఇయర్ విద్యార్థులను ఆరు నెలల పాటు సస్పెండ్ చేసింది. ఈ ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో మరింత మంది విద్యార్థుల ప్రమేయం ఉందా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు.ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కాలేజీ నుంచి శాశ్వతంగా బహిష్కరించడంతో పాటు చట్టపరమైన శిక్షలు తప్పవని ప్రిన్సిపల్ హెచ్చరించారు. జూనియర్ విద్యార్థులు భయపడకుండా చదువుపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యాంటీ-ర్యాగింగ్ కమిటీని మరింత బలోపేతం చేసినట్లు అధికారులు తెలిపారు. ర్యాగింగ్ చట్టం ప్రకారం దోషులుగా తేలితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని, వారి సర్టిఫికెట్లపై కూడా ఆ ముద్ర పడుతుందని నిపుణులు గుర్తుచేస్తున్నారు.

## రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా 2.20 లక్షల మందికి పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి -** వాస్తవం లేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 9.56 లక్షల పింఛన్లను తొలగిస్తే... తాము కేవలం నిబంధనల ప్రకారమే 7,856 అనర్హుల పింఛన్లను మాత్రమే తొలగించామని, దివ్యాంగులు, రోగుల పింఛన్లను ఎక్కడా రద్దు చేయలేదని మంత్రి తేల్చి చెప్పారు.

## పవన్ కల్యాణ్ గారు.. సీబీఐ విచారణకు ఆదేశించండి

**మొదటిపేజీ తరువాయి -** మాయం చేశారు. దేశంలో ఇంత ఘోరమైన లాకప్ డెత్ ఎక్కడా జరగలేదు" అని ఆరోపించారు. "సాయికృష్ణ మేనమామ నవరంగ్ నా దగ్గరకు వచ్చి జనసేన కార్యకర్తనని చెప్పారు. సాయికృష్ణ తల్లి వేదన ఎవరినైనా కలచివేస్తుంది. పార్టీలకు అతీతంగా ఈ అంశంపై ఉద్యమం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీబీఐ ఎంక్వైరీ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. "పవన్ కల్యాణ్‌కు చేతులు జోడించి వేడుకుంటున్నాను. సీబీఐ విచారణకు ఆదేశించండి. మనం మానవులం కదా" అని అన్నారు.సాయికృష్ణ మేనమామ నవరంగ్ మీడియాతో మాట్లాడుతూ... "ఈ విషయాన్ని పార్టీలకు ముడిపెట్టడం సరికాదు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే దాడి చేసి చంపి దహనం చేయడమా ఆ తల్లి బాధ ఎవరికీ రాకూడదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు

**మొదటిపేజీ తరువాయి -** ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి.ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## 'ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం'

**మొదటిపేజీ తరువాయి -** హెచ్చరించారు. దీంతో ఇప్పటికే సున్నితంగా ఉన్న పశ్చిమాసియా పరిస్థితులపై మరోసారి దృష్టి కేంద్రీకృతమైంది.ఫ్రాన్స్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్ సిసితో కలిసి మీడియాతో మాట్లాడిన ట్రంప్.. అమెరికా-ఇరాన్ మధ్య కుదరబోయే ఒప్పందం ఇంకా తుది రూపం దాల్చలేదని చెప్పారు. ప్రస్తుతం అది కేవలం అవగాహన ఒప్పందం మాత్రమేనని పేర్కొన్నారు."ఆ ఒప్పందం నాకు నచ్చకపోతే మళ్లీ వారిపై కాల్పులు జరుపుతాం. వారి తలలపై బాంబులు వేయడం మొదలుపెడతాం" అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ ప్రవర్తన సరిగా లేకపోయినా అదే పరిస్థితి ఎదురవుతుందని హెచ్చరించారు. ట్రంప్ వ్యాఖ్యలు మళ్లీ అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించాయి.

## ప్రధాని మోదీని పొగడ్తలతో ముంచెత్తిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**మొదటిపేజీ తరువాయి -** నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రపంచ దేశాల నేతలు పాల్గొన్న 'వర్కింగ్ లంచ్' సందర్భంగా మోదీ వ్యక్తిత్వాన్ని, పనితీరును కొనియాడుతూ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ ఎంతో ప్రశాంతంగా ఉంటారు. కానీ, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనొక 'టోటల్ కిల్లర్'. నేను ఆయనలా కాదు.. ఒకసారి ఆయన్ని చూడండి" అంటూ చమత్కరించారు. తన దూకుడు స్వభావానికి, మోదీ నిశ్చల వైఖరికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ట్రంప్ ఈ మాటలతో పోల్చి చెప్పారు.మరోవైపు, ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య జరగనున్న భేటీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు అమెరికా ప్రతినిధి సెర్గియో గోర్ తెలిపారు. "ప్రధాని మోదీని కలవడం ఎప్పుడూ ఆనందంగానే ఉంటుంది. వారిద్దరి సమావేశం కోసం మేం ఎదురుచూస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. జీ-7 సదస్సు వేదికగా ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న సానుకూల వాతావరణానికి ట్రంప్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## అంతరిక్షంలోకి భారత సంతతి వ్యోమగామి

**మొదటిపేజీ తరువాయి -** భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి డాక్టర్ అనిల్ మీనన్ తన తొలి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు. 2026 జులై 14న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనమ వనున్న ఆయన, అక్కడ సుమారు ఎనిమిది నెలల పాటు (240 రోజులు) గడపనున్నారు. ఈ మిషన్‌లో ఆయన ఫ్లైట్ ఇంజనీర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నారు. కజకిస్థాన్‌లోని బైకనూర్ కాస్మోడ్రోమ్ నుంచి రష్యాకు చెందిన సోయుజ్ ఎంఎస్-29 వ్యోమనౌక ద్వారా అనిల్ మీనన్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తారు. ఆయనతో పాటు వ్యోమగాములు ప్యోటర్ డుబ్రోవ్, అన్నా కికినా కూడా ఈ యాత్రలో పాలుపంచు కోనున్నారు. అంతరిక్ష కేంద్రంలో ఉన్న సమయంలో ఈ బృందం ఎక్స్‌పెడిషన్ 74, 75లలో భాగంగా వివిధ శాస్త్రీయ పరిశోధనలు,



సాంకేతిక ప్రయోగాలు నిర్వహించనుంది. 2027 వసంతకాలంలో వీరు తిరిగి భూమికి చేరుకుంటారు.భారత, ఉక్రెయిన్ వలస దంపతుల కుమారుడైన అనిల్ మీనన్ మిన్నెసోటాలో జన్మించారు. ఆయన హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి న్యూరోబయాలజీలో, స్టాన్‌ఫోర్డ్ నుంచి మెకానికల్ ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ విభాగాల్లో పట్టా పొందారు. 2021లో నాసా వ్యోమగామిగా ఎంపికవడానికి ముందు ఆయన నాసా ఫ్లైట్ సర్జన్‌గా, స్పేస్‌ఎక్స్ సంస్థలో తొలి ఫ్లైట్ సర్జన్‌గా సేవలందించారు. ఆయన భార్య అన్నా మీనన్ కూడా నాసా వ్యోమగామి కావడం విశేషం.ఈ యాత్ర అంతరిక్ష రంగంలో అంతర్జాతీయ సహకారానికి, నాసాలో భారత సంతతి నిపుణుల పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. తన యాత్రకు ముందు, జూన్ 22 నుంచి రష్యాలోని స్టార్ సిటీ నుంచి అనిల్ మీనన్ పరిమితంగా వర్చువల్ మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటారని నాసా అధికారికంగా ప్రకటించింది.

## పోలవరం ముంపుపై కేంద్రం కీలక లేఖ

**మొదటిపేజీ తరువాయి -** తెలంగాణ సరిహద్దు గ్రామాలను భయపెడుతున్న పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ (వెనక్కి తన్నే నీరు) ముంపు సమస్యపై ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ' సానుకూలంగా స్పందిస్తూ రాతపూర్వక హామీ ఇచ్చింది. ఈ లేఖకు సంబంధించిన వివరాలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఎక్స్ వేదికగా పంచుకున్నారు.పోలవరం ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం కారణంగా తెలంగాణ పరిధిలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను రెండు విధాలుగా ఆదుకుంటామని అథారిటీ స్పష్టం చేసింది. ఒకటి.. తగిన ఇంజనీరింగ్ పనుల ద్వారా ఆయా గ్రామాలకు ముంపు ముప్పు లేకుండా రక్షించడం. రెండు.. అది సాధ్యం కాకపోతే పునరావాస-పునర్నిర్మాణ చట్టం కింద ఆ భూములను సేకరించి రైతులకు పక్కా నష్టపరిహారం అందించడం.2025 ఏప్రిల్ 8న జరిగిన అంతర్రాష్ట్ర సమావేశ నిర్ణయాలకు తాము కట్టుబడి ఉన్నామని పీపీఏ తెలిపింది. గోదావరి బేసిన్ పరిధిలోని తెలంగాణ ప్రజల జీవనోపాధిని, గిరిజనుల వ్యవసాయ భూములను కాపాడటానికి శాస్త్రీయ అంచనాలు, సమగ్ర వరద నివారణ చర్యలు తీసుకుంటామని లేఖలో పునరుద్ఘాటించింది. తెలంగాణ ప్రజల ప్రాణాలకు, ప్రయోజనాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంది.ఈ నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం ముంపు ఆందోళనలను అధికారికంగా గుర్తించి, రక్షణకు హామీ ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని హరీశ్ రావు తెలిపారు. అయితే, ఈ హామీలు కేవలం ఆఫీసు ఫైళ్లకే పరిమితం కాకుండా గ్రౌండ్ లెవెల్‌లో సకాలంలో అమ లు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ సరి హద్దు ప్రజల భద్రత, రైతుల ఉపాధి విషయంలో ఎలా ంటి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. కేంద్రం, పీపీఏ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు కలిసి సమన్వయంతో వ్యవహరించి, ప్రభావితమయ్యే ప్రతి కుటుంబానికి పూర్తి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.



వార్త వేకువ
గురువారం 18 - 06 - 2026

# జి.హెచ్.ఎమ్.సి 60వ మీర్ పేట్ డివిజన్ సాయినగర్ కాలనీ స్మశానవాటికలో కనీస వసతులు కల్పించాలి



**జి.హెచ్.ఎమ్.సి జూన్ 17 (వార్త వేకువ) :** జి.హెచ్.ఎమ్.సి 60వ మీర్ పేట్ డివిజన్ సాయినగర్ కాలనీ స్మశానవాటికలో కనీస వసతులు కల్పించాలని గౌరవ శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి మీాా గారికి ఆరు కాలనీల కాలనీవాసులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు కలసి వినతి పత్రం ఇచ్చి అలాగే ఈరోజు స్మశాన వాటికను పరిశీలించడం జరిగింది.అంత్యక్రియలకు వచ్చే వారిలో ముఖ్యంగా మహిళలకు స్నానపు గదులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిధులు మంజూరు చేయాలని డిమాండ్ శంషాబాద్ జోనల్ :బడంగ్ పేట్ సర్కిల్ : మీర్ పేట్ 60వ డివిజన్, సాయినగర్ కాలనీలో ఉన్న స్మశానవాటికలో కనీస మౌలిక వసతులు కల్పించాలంటూ 60వ డివిజన్ దీ=ా పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, వివిధ కాలనీల ప్రజలు కొరుతూ ఈ సందర్భంగా కాలనీ వాసులు మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, సాయినగర్ కాలనీ స్మశానవాటిక పరిధిలోకి సుమారు ఆరు కాలనీలు వస్తాయని, నిత్యం ఎంతోమంది ఇక్కడికి అంత్యక్రియల నిమిత్తం వస్తుంటారని తెలిపారు. అయితే, ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంత్యక్రియల అనంతరం మహిళలు స్నానాలు చేయడానికి ఇక్కడ కనీసం స్నానపు గదులు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరమని అక్కడ ఉన్న బోరు పాడై నీటి వసతి కూడా లేక వాటర్ ట్యాంకర్లను అంత్యక్రియలు నిర్వహించుకునేవారు సొంతంగా ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

**గతంలోని నిధుల వివరాలు -- సాంకేతిక అడ్డంకులు:**

మొదటి విడత (1 కోటి): గతంలో ఈ స్మశానవాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 1 కోటి రూపాయలను మంజూరు చేశారు. కానీ, అప్పటి అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల వైఫల్యం వల్ల ఆ నిధులు సద్వినియోగం కాకుండా వెనక్కి వెళ్ళిపోయాయి (లాప్స్ అయ్యాయి). రెండవ విడత (50 లక్షలు): ఆ తర్వాత మీర్ పేట్ కార్పొరేషన్ పాలకమండలి చివరి సర్వసభ్య సమావేశంలో, ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో మరో 50 లక్షల రూపాయలను శాంక్షన్ చేయడం జరిగింది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్ల రద్దు జరగడం, ఈ ప్రాంతాన్ని పరిధిలోకి చేర్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆ నిధుల ప్రక్రియ కూడా నిలిచిపోయింది.

**ప్రజల డిమాండ్:**

ప్రస్తుతం ఈ ప్రాంతం పరిధిలోకి వచ్చినందున, ఇక్కడి ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. గౌరవనీయులైన జోనల్ కమిషనర్ గారు మరియు శాసనసభ్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ వహించి, మహిళలకు ప్రత్యేక స్నానపు గదుల నిర్మాణంతో పాటు, ఇతర కనీస మౌలిక వసతుల కల్పన కోసం తక్షణమే నూతన నిధులను మంజూరు చేయాలని, పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టేలా అధికారులను ఆదేశించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీర్పేట్ 60వ డివిజన్ బి.ఆర్.స్ పార్టీ కోఆర్డినేషన్ సభ్యులు మాదారి రమేష్ (మాజీటెంపుల్ డైరెక్టర్), ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ (మాజీ కార్పొరేటర్), అబ్బనమోని గోపి యాదవ్ (కాంటెస్టెడ్ కార్పొరేటర్ ), సీనియర్ నాయకులు లప్ప లక్ష్మణ్, ఐతరాజువెంకటేష్, బెల్లి మల్లేష్ యాదవ్,తమ్మడగోని రాధాకృష్ణ ముదిరాజ్ , తొలిసూరి నర్సింహా యాదవ్ మరియు స్థానికులు వద్ది రజిని కాంత్ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్ జక్కల లక్ష్మయ్య యాదవ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామంలోని వాసవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు సంక్షేమ పథకాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 34 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేయగా, మరో 25 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా,ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**65 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** బూర్గంపాడు మండల కేంద్రంలోని బూర్గంపాడు గ్రామపంచాయతీ పరిధిలో రూ.65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్లు మరియు గ్రావెల్ రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భూమిపూజ, నిర్వహించారు. ముందుగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,లు ను, ఘనంగా శాలువలతో గజమాలలాతో సత్కరించి, బ్రహ్మరథం పట్టి అభిమానం చాటుకున్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదపడే ఈ రోడ్డు పనులు పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం సీఐ గా బాధ్యతలు స్వీకరించిన సిలువేరు ఎల్లయ్య

**స్వాగతం పలికిన సిఐ అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బంది,**




**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** అశ్వాపురం పోలీస్ స్టేషన్ నూతన సీఐగా సిలువేరు ఎల్లయ్య బుధవారం, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళు_న్న, సీఐ అశోక్ రెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది, నూతన సీఐ ఎల్లయ్య, కు, ఘన స్వాగతం పలికి శు భాకాంక్షలు, తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ఎల్లయ్య, విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గ్రామాలలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గాలలో నడవాలని, గంజాయి, మత్తు పదార్థాలు లాంటి వాటికి దూరంగా ఉండాలని, పిలుపునిచ్చారు అదేవిధంగా గ్రామాలలో యువతను వెలికి తీసి, క్రీడాలలో గానీ ప్రోత్సహించే విధంగా పోలీస్ శాఖ ముందుంటుందని నూతన సీఐ, ఎల్లయ్య అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.అశ్వాపురం మండలంలో ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సమగ్ర సర్వే సదస్సులో డిసిఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** పాల్వంచ మండలంలోని బూత్ లెవల్ ఏజెంట్స్ బి ఎల్ ఎ, లకు సర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక సమగ్ర సర్వే సదస్సు కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంఎస్, మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ పాత ఆర్.డి.ఓ. సమావేశ మందిరంలో పాల్వంచ తహసిల్దార్ దారా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో అన్ని పార్టీల బిఎల్ఎ, లు, బి ఎల్ ఓ, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును నమోదు చేయించు కోవాలన్నారు. 2002 సంవత్సరంలో ఎస్. ఐ. ఆర్. ప్రక్రియ జరిగిందని ఆ జాబితా ప్రకారం మ్యాపింగ్ చేపట్టి అనర్హులను, తొలగిస్తారన్నారు.ప్రతి బి ఎల్ ఎ, కూడా బి ఎల్ ఓ, లతో పాటు ఇంటింటికి తిరిగి ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చూడాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, బి ఎల్ ఓ, లు అన్ని పార్టీల బి ఎల్ ఎ, లు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంగిరెడ్డి భువన సురేందర్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు బూసి శ్రీను, గంధం నరసింహారావు, ఆదెపు వెంకటరామయ్య, అజ్మీర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సిఐ అశోక్ రెడ్డి ని సన్మానించి, వీడ్కోలు పలికిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** అశ్వాపురం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో సుమారు రెండు, సంవత్సరాలు సీఐ, గా బాధ్యతలు నిర్వహించి, మండలం లోని ప్రజానీకం చేత, మంచి పోలీస్ అధికారి, అనిపించుకున్న సీఐ, అశోక్ రెడ్డి, బదిలీపై ఖమ్మం వెళుతున్న నేపథ్యం లో బుధవారం, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, మంగీలాల్, నాగేశ్వరరావు, వారు ఇరువురు, అశ్వాపురం పోలీస్ స్టేషన్లో, సీఐ అశోక్ రెడ్డి ని, మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా వీడ్కోలు పలికి శాలువాలతో సత్కరించారు.

## శ్రీ శ్రీ శ్రీ దుర్గాభవాని సమేత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం నియోజకవర్గం జూన్ 17 (వార్త వేకువ):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్, ప్రశాంతి హిల్స్ 58వ డివిజన్, రోడ్ నెం.2, మీర్‌పేట్ ప్రాంతంలో మాజీ కార్పొరేటర్ ధనలక్ష్మి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీశ్రీశ్రీ దుర్గాభవాని సమేత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దేవతామూర్తుల దివ్య కటాక్షం, ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, సిద్దాల చిన్న బీరప్ప, మాజీ అధ్యక్షులు కామేష్ రెడ్డి, మదారి రమేష్, విజయ్, శీను నాయక్, గోపి యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నర్సిరెడ్డి, మాజీ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కృపేష్, నిర్మలారెడ్డి, బిందు తదితరులు పాల్గొన్నారు.కల్వకుర్తి నియోజకవర్గం లోని అనాథ ఆడబిడ్డలకు ఉచిత విద్య, వసతి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.



## ఎకరా స్థలంలో అనాధ ఆడబిడ్డల కోసం రూ 10కోట్లతో ఉప్పల ఆశ్రమ పాఠశాల

**రంగారెడ్డి జిల్లా జూన్ 17 ( వార్త వేకువ) :** రంగారెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం సమీపంలో ఎకరా స్థలంలో అనాధ ఆడబిడ్డల కోసం రూ 10కోట్లతో ఉప్పల ఆశ్రమ పాఠశాల నిర్మించి,ఈ నెల 18 వ తేదీన ఉప్పల ఆశ్రమ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్టు ఉప్పల వెంకటేష్ తెలిపారు. 6 వ తరగతి, నుండి 12 వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ఇప్పటి వరకు 350 వరకు అడ్మిషన్లు అందినట్లు, ఆడపిల్లలకు ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత భోజనము, వసతి కల్పిస్తున్నట్లు, విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



## ఇందిరమ్మ ఇల్లు ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** భద్రాచలం పట్టణ కేంద్రంలోని ఏఎంసి కాలనీలో దేగల ప్రదీప్ - పల్లవి, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజల సొంతింటి గల నెరవేరుతున్న సందర్భంగా గృహప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి అభినందనలు తెలియజేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ - గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన సందర్భంగా, హృదయపూర్వకంగా ,కృతజ్ఞతలు,తెలిపారు.గృహప్రవేశం, సందర్భంగా, గృహ లబ్ధిదారులకు,ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, నూతన వస్త్రాలు, అందజేశారు. అనంతరం దేగల ప్రదీప్ - పల్లవి దంపతులు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ని, ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కాలనీవాసులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, గాడి విజయ్, వేముల అనిల్ , కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సీఐ అశోక్ రెడ్డి కి, ఘన సన్మానం ఆత్మీయ వీడ్కోలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి జిల్లా జూన్ 17 (వార్తా వేకువ) :** అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ,నాయకులు, బుధవారం,అశ్వాపురం పోలీస్ స్టేషన్,లో విధులు నిర్వహించి ప్రజల అభిమానాన్ని సంపాదించిన సీఐ అశోక్ రెడ్డి, బదిలీపై వెళ్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మరియు, ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, వారు, సీఐ అశోక్ రెడ్డి,ని, మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా శాలువలతో సత్కరించి, సిఐ, అశోక్ రెడ్డి, కి, ఆత్మీయంగా వీడ్కోలు తెలిపారు.ఈ సందర్భంగా,గాదె కేశవరెడ్డి, ఓరుగంటి బిక్షమయ్య, వారు ఇరువురు మాట్లాడుతూ, సీఐ అశోక్ రెడ్డి, మండలంలో ప్రజలకు, శాంతి భద్రత విషయంలో గాని యువత చెడు మార్గాలకు చెడు వ్యసనాలకు, గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా గ్రామాలలో అనేక కార్యక్రమాలు, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు, అని, నిరుపేద, విద్యార్థులకు, క్రీడాకారులకు గాని యువతను ప్రోత్సహిస్తూ, తనవంతుగా, వారికి ఆర్థికపరంగా సహాయా సహకారాలు అందించారని, సీఐ, అశోక్ రెడ్డి, చేసిన సేవలను కొనియాడారు. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారంలో సీఐ, చూపిన చొరవ, అభినందనీయమని,భవిష్యత్ లో కూడ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ సీఐ అశోక్ రెడ్డి, కి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మచ్చ నరసింహారావు, ప్రముఖ వ్యాపారవేత్త మెడికల్ షాప్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బేతం రామకృష్ణ, ఆవుల రవి, బచ్చు,వెంకటరమణ, సంపత్, వెంకన్న, రావులపల్లి నరసింహారావు, వీరభద్రం, కొండలరావు, నరేష్, గంగరాజు, పగడాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ లోతుకుంట గర్ల్స్ హాస్టల్ ను సందర్శించిన మండల పరిషత్ అధికారి రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి



**వలిగొండ జూన్ 17 (వార్తా వేకువ) :** జి. జలందర్ రెడ్డి లోతుకుంట గర్ల్స్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లను పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు. అలాగే హాస్టల్ ప్రాంగణంలోని పరిశుభ్రత, స్టోర్ రూములు, తరగతి గదులు మరియు ఇతర మౌలిక వసతులను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. హాస్టల్‌లో ఇటీవల చేరిన కొత్త విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత ట్రస్ట్ ఆశాజ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల పంపిణీ.

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ పూనాటి బాబు.**

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు.**



**కొనిజర్ల జూన్ 17 (వార్తా వేకువ) :** చేయూత ట్రస్ట్ ఆశాజ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో చినమునగాల ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు నోటు పుస్తకాలు అట్టలు బ్యాగులు ప్లేట్లు అందించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పూనాటి బాబు పంచాయతీ కార్యదర్శి చిట్టెమ్మ చేయూత ట్రస్ట్ సభ్యులు ఉపాధ్యాయులు పాపగంటి రవి హాజరై మాట్లాడుతూ, విద్యతోనే ఉన్నత భవిష్యత్ అని విద్యార్థిలందరూ గుర్తించాలని ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని కష్టాలు ఎన్ని ఎదురైనా తట్టుకొని నిలబడి ఉన్నతంగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు శ్రీను కరుణాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు విద్యార్థుల తల్లిదండ్రులను హాజరయ్యారు.

# తుది మెరుగులు దిద్దిన తరువాతే బిల్లుల చెల్లింపు

**నగర స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**అపరిశుభ్రంగా ఉంచుకున్న ఇద్దరు షాపుదారులకు జరిమానాలు**

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**





**కర్నూలు :** నగరంలో రహదారులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన తుది దశ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, నాణ్యత ప్రమాణాలను పాటించిన తరువాతే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా తుది మెరుగులు దిద్దడంతో పాటు, ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులను పూర్తి చేయాలని సూచించారు. బుధవారం ఆయన టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ ప్రాంతాల్లో ఇటీవల నిర్మించిన సీసీ రహదారులను పరిశీలించారు. అలాగే జొహరపురం--వెంకాయపల్లి బీటీ రహదారిలో చేపడుతున్న ప్యాచ్‌వర్క్ పనులను సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో ప్రధాన నిర్మాణ దశ పూర్తయిన వెంటనే బిల్లుల ప్రక్రియ చేపట్టడం సరికాదన్నారు. సిమెంట్ రోడ్డులో మధ్యలోని జాయింట్లలో బిటుమినస్ జాయింట్ ఫిల్లర్ సీలెంట్ వేయడం, రోడ్డు--డ్రైనేజీ మధ్యనున్న బెర్మ్ భాగంలో గ్రావెల్ వేయడం వంటి తుది దశ పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పనులు పూర్తయిన తరువాతే బిల్లుల ఫైళ్లను తన వద్దకు తీసుకురావాలని సూచించారు.అంతకుముందు జొహరపురం--వెంకాయపల్లి రహదారిలో, జొహరపురం డంప్‌యార్డ్‌లో బయో మైనింగ్ ద్వారా వెలువడిన జీర్ణమైన మట్టి, ఇన్నర్ట్ వ్యర్థాలతో చేపట్టిన రహదారి విస్తరణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్ విభాగ అధికారులను అభినందించారు.అనంతరం బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్, ముజఫర్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెన్నమ్మ సర్కిల్, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో ఇద్దరు దుకాణదారులు డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకుండా రహదారులపై చెత్తాచెదారంతో వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగర స్వచ్ఛతకు ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ కోరారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

# నేర నియంత్రణ , ప్రజల భద్రతే లక్ష్యం

**రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్**




**కర్నూలు :** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వాహనాలను తనిఖీలు చేపడుతున్నారు.కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. కర్నూలు నగరంలో సీఐ తబ్రేజ్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్ బృందాలు, క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు.డ్రంక్ – డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు గాని లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే విక్రయించాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు :** రైతులకు యూరియాతో పాటు లింక్ పెడుతూ ఇతర ఎరువులను బలవంతంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం, లింక్ సేల్స్‌కు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి షాప్ డీలర్ ను ఆదేశించారు.బుధవారం దేవనకొండ మండల కేంద్రంలోని మన గ్రోమోర్ యూరియా షాపు ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ పంట అవసరాలకు అవసరమైన ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, యూరియా కొనుగోలుకు లింక్ ఎరువుల కొనుగోలు తప్పనిసరి కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియాతో పాటు ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రోత్సహించినా, బలవంతపరిచినా సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని సాధ్యమైనంత మేర తగ్గించి, ప్రకృతి వ్యవసాయం మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా యూరియా లేదా ఇతర ఎరువుల విక్రయాల్లో లింక్ సేల్స్, అదనపు కొనుగోళ్లకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నట్లయితే 155251 మరియు 8341302863 టోల్ ఫ్రీ నంబర్‌కు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించడంలో విఫలం అయిన బండగట్టు, కొంకనూరు ఆర్ ఎస్ కే సిబ్బంది మీద తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మీ యాప్ ద్వారా రైతుల వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ విత్తన షాపు డీలర్లను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ పాఠశాలల హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం

**డా. వాసిరెడ్డి**





**కర్నూలు :** క్రీడాకారులు ప్రాంతీయ భేదాలు,విభేదాలు పక్కనపెట్టి స్నేహభావంతో పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటాలని డాక్టర్ వాసిరెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో అంతర్ పాఠశాలల హ్యాండ్‌బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను జిల్లా ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరత్నమయ్య,కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డితో కలిసి డా.వాసిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.వాసిరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 20 బాల బాలికల జట్లు ఈ పోటీల్లో తలబడనున్నాయి. గెలపొందిన విజేతలకు ఈ 23 న జరిగే ఒలంపిక్ డే ను సందర్భంగా బహుమతుల తో పాటు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం సభ్యులు సునీల్ కుమార్, మాధవరావు,హ్యాండ్ బాల్ కోచ్ ప్రభాకర్,పలు పాఠశాలల పీ.ఈ.టీ.లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగాంధ్ర పోటీలలో విజేతలుగా నిలవాలి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**నేటి నుంచి ఎన్టీఆర్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి లో**

**కర్నూలు :** యోగాంధ్ర పోటీలలో జిల్లా క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కర్నూలు జిల్లా నుండి ఎన్నికైన యోగ క్రీడాకారులను కోరారు.బుధవారం కర్నూల్ లోని జాయింట్ కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం లో ఎన్టీఆర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి యోగాంధ్ర పోటీలకు ఎన్నికయిన కర్నూలు జిల్లా యోగ క్రీడాకారులను ఆయన అభినందించారు.రాష్ట్ర స్థాయిలో కర్నూల్ జిల్లా తరుపున 13 రకాల యోగ పోటీలకు 23 మంది క్రీడాకారులు ఎంపిక అయ్యారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర 2026 లో భాగంగా జిల్లా స్థాయి లో గెలుపొందిన క్రీడాకారులకు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి రెండు రోజులపాటు ఎన్టీఆర్ జిల్లాలో జరగబోయే యోగాంధ్ర రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో కర్నూలు జిల్లా నుండి పాల్గొంటున్న మీరు అక్కడ క్రమశిక్షణ తో మంచి యోగాసనాలు వేసి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలు యోగాను జీవితాంతం కొనసాగించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు జాయింట్ కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్,జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి ఆయుష్ డాక్టర్ అమర్నాథ్,రాష్ట్ర యోగా సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా యోగా సంఘం ప్రధాన కార్యదర్శి



ముని స్వామి, జిల్లా పరిషత్ ఉద్యోగులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం
# గుడివాడ అమర్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**బుద్ధల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి**

**కర్నూలు :** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్ధల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మహిళా నాయకురాలిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం మహిళా సమాజాన్ని అవమానపరిచినట్లేనని ఆమె పేర్కొన్నారు.బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయ విమర్శలు విధానాలపై ఉండాలే తప్ప వ్యక్తిగతంగా, ముఖ్యంగా మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉండకూడదని సూచిం చారు.హోంమంత్రి అనితపై చేసిన వ్యాఖ్యలతో రాష్ట్ర మహిళల మనోభావాలు దెబ్బతిన్నాయని, గుడివాడ అమర్నాథ్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని హోంమంత్రితో పాటు రాష్ట్ర మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా ప్రతి రాజకీయ నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బుద్ధల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

# రెండేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పనిచేస్తున్నాం**

**సీబీఎన్ బ్రాండ్‌తో దేశంలో వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వస్తున్నాయి**

**తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం బండపురంలో బి.ఆర్.వి.పి.ఎల్ క్యాంపా ష్యూర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా, ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**





**కర్నూలు :** కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం బండపురంలో బోద రిత్విక్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంపా ష్యూర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ యజమానులు మంత్రి, ఎమ్మెల్యేకు ప్లాంట్ గురించి వివరించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ 90 రోజుల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా 150 మందికి, పరోక్షంగా 200 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తమ ప్రభుత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలుచేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషితో దేశంలోకి వచ్చే పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. రిలయన్స్ కంపెనీ రాష్ట్రానికి రావడంతో దానికి అనుబంధంగా చాలా యూనిట్స్ ఏర్పాటవుతున్నాయని అన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి కంపెనీలు రావడం సంతోషంగా ఉందన్నారు. పెట్టుబడిదారులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందన్నారు. ప్లాంటును మరింత విస్తరించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, మంత్రి టీజీ భరత్ నాయకత్వంలో రాష్ట్రం పారిశ్రామికంగా దూసుకువెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ప్రతినిధులు ఆర్పన్ బసు, ప్రథమేష్ మెప్తి, రాకేష్‌శర్మ, ఎం.డి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ త్వరగా ఏర్పాటు చేయాలి

**న్యాయశాఖ మంత్రికి వినతి పత్రం అందించిన కర్నూల్ జిల్లా న్యాయవాదులు**



**నంద్యాల :** కర్నూల్ నగరంలో త్వరగా హైకోర్టు బెంచ్ ను ఏర్పాటు చేయాలని న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కి కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రుడు, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ట్రెజరర్ సుమనరాణి, స్పోర్ట్స్ సెక్రటరీ ప్రభాకర్, లైబ్రరీ ఇన్ మహేష్, న్యాయవాదులు హుస్సేన్, రవికాంత్, కరుణాకర్ లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి చంద్రుడు మాట్లాడుతూ హైకోర్టు బెంచ్ కర్నూలులో త్వరగా ఏర్పాటు చేస్తే హైకోర్టు కేసుల విషయమై అమరావతికి వెళ్లకుండా ఇక్కడే చాలావరకు కేసులను పరిష్కారం చేసుకోవచ్చున్నారు. అంతేకాకుండా రాయలసీమ ప్రజలకు కర్నూల్ నగరం అందరికీ అందుబాటులో ఉందన్నారు. దానికి తోడు కర్నూల్ నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సీపీఐ వినతి



**కర్నూలు :** మండలంలో డిఎన్టి హాస్టల్ ను పున: ప్రారంభించాలని, మోడల్ స్కూల్ ఏర్పాటు చేయాలని, కస్తూరిబా పాఠశాలకు సి.సి రహదారి ఏర్పాటు చేయాలని, ప్రాథమిక వైద్య కేంద్రం నందు ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేయాలని రెగ్యులర్ ఫార్మాసిస్టు ని నియమించాలని అలాగే హంద్రీ-నీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ దగ్గర సబ్-కెనాల్ ఏర్పాటు చేసి గుడిమిరాళ్ల, చెల్లెల చెలిమల, పి. కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు నీరు మళ్లించాలని జిల్లా కలెక్టర్ డా..సిరి ని సిపిఐ మండల కార్యదర్శి ఎం నరసారావు కోరారు. బుధవారం దేవనకొండ మండలానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ను మండలంలోని పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ పార్టీ మండల ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో ఖాళీగా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ మరియు ఫార్మసిస్ట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మండల కేంద్రంలోని డీఎన్‌టీ హాస్టల్‌ను పునఃప్రారంభించడంతో పాటు, మండలంలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల సౌకర్యార్థం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సీ.సీ రహదారి నిర్మించాలని వినతిలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను ప్రస్తావిస్తూ, గుండ్లకొండ సమీపంలో ఉన్న హంద్రీ-నీవా ప్రధాన కాలువకు సబ్ కెనాల్ ఏర్పాటు చేసి, గుండ్లకొండ, గుడిమరాళ్ళ, చెల్లెలచలిమల, పి.కోటకొండ మీదుగా మాచాపురం చెరువుకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు, రైతులకు తాగు, సాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. మండల ప్రజల సంక్షేమం, విద్య, వైద్యం మరియు వ్యవసాయా భివృద్ధికి సంబంధించిన ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరిం చాలని సీపీఐ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఖండప్ప, సిపిఐ మండల నాయకులు రవి, భాస్కర్, నరేష్, మద్దిలేటి, రాజశేఖర్, హరి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# యోగేంద్ర రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా తిరిగి రావాలి

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**



**కర్నూలు :** నేటి నుంచి ఎన్టీఆర్ జిల్లాల్లో జరిగే యోగాంధ్ర రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని విజేతలుగా తిరిగి రావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అన్నారు. బుధవారం జిల్లాలోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుండి ఎన్నికైన యోగా క్రీడాకారులను ఆయన అభినందిస్తూ మాట్లాడుతూ యోగాంధ్ర 2026 లో భాగంగా జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ శుభాకాంక్షలు తెలిపారు. నేటి నుంచి రెండు రోజులు పాటు ఎన్టీఆర్ జిల్లాలలో జరగబోయే రాష్ట్రస్థాయి యోగాంధ్ర యోగాసన పోటీలలో కర్నూలు జిల్లా నుండి పాల్గొంటున్న మీరు అక్కడ క్రమశిక్షణతో మంచి యోగాసనాలు వేసి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. పిల్లలు యోగాను జీవితాంతం కొనసాగించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి ఆయుష్ డాక్టర్ అమర్నాథ్, రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, జిల్లా యోగా సంఘం ప్రధాన కార్యదర్శి ముని స్వామి, జిల్లా పరిషత్ ఉద్యోగులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య వ్యాపారాన్ని అరికట్టాలి - ఎస్ఎఫ్ఐ




**కర్నూలు :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డిఇఒ శ్రీధర్ బాబు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ కర్నూలు నగరంతో పాటు జిల్లాలోని అనేక కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘిస్తూ ట్యూషన్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారు.అంతేకాకుండా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు మరియు ఇతర విద్యా సామగ్రిని పాఠశాలల ద్వారానే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తూ తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఈ విషయాలపై తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు మరింత నిర్బంధ ధోరణితో వ్యవహరిస్తున్నాయి.అందువల్ల జిల్లాలోని అన్ని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల ఫీజులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి. పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను పాఠశాలల ద్వారా బలవంతంగా నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల నియంత్రణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి.తల్లిదండ్రుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి.విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్, ప్రైవేట్ విద్యా మాఫియాపై వెంటనే చర్యలు తీసుకుని విద్యార్థులు,తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతున్నాం లేనియెడల విద్యార్థులని తల్లిదండ్రులు కనుక్కొని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తు న్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూలునగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్య, అంజి, నగర నాయకులు పృథ్వి, ఉదయ్, యోగి, చరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...
గురువారం 18 - 06 - 2026

# విహారయాత్రలో పెను విషాదం , మసూరీలో విశాఖ యువతి అనుమానాస్పద మృతి

**మృతురాలు విశాఖపట్నంకు చెందిన ఐటీ ఉద్యోగిని రాధాగాయత్రి**

**గతేడాది నవంబర్‌లోనే శ్రీచరణ్‌తో వివాహం**

**వీకెండ్ ట్రిప్ కోసం ఉత్తరాఖండ్ వెళ్లిన దంపతులు**



ఆ దంపతులిద్దరూ కొద్ది నెలల క్రితమే ఒక్కటయ్యారు. ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. సరదాగా గడుపుదామని విహారయాత్రకు వెళ్లారు. కానీ ఆ యాత్రే ఆమె పాలిట శాపంగా మారింది. భర్తతో కలిసి టూర్‌కు వెళ్లిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు విడిచింది. ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మసూరీలో (దేహ్రాదూన్) ఈ ఘటన చోటుచేసుకుంది. విశాఖపట్నానికి చెందిన నవ వధువు రాధాగాయత్రి విగతజీవిగా కనిపించడం తీవ్ర కలకలం రేపింది. హోమ్‌స్టేలో దుస్తులు లేకుండా ఆమె మృతదేహం పడి ఉండటం, దుప్పటిపై రక్తపు మరకలు ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.విశాఖ నుంచి దిల్లీకి : పి. రాధాగాయత్రి వయసు 27 ఏళ్లు. ఆమె స్వస్థలం విశాఖపట్నం. ఉన్నత చదువులు చదివిన ఆమె ఐటీ రంగంలో మంచి ఉద్యోగం సాధించింది. గాయత్రికి శ్రీచరణ్ అనే యువకుడితో పెద్దలు వివాహం నిశ్చయించారు. గతేడాది నవంబర్‌లోనే వీరి పెళ్లి ఎంతో ఘనంగా జరిగింది. పెళ్లై ఇంకా కనీసం ఏడాది కూడా పూర్తి కాలేదు. ప్రస్తుతం ఈ దంపతులు దిల్లీలో స్థిరపడ్డారు. దిల్లీలోని కిద్వాయ్‌నగర్ ప్రాంతంలో వీరు నివాసం ఉంటున్నారు.సంతోషంగా సాగిన విహారయాత్ర : గాయత్రి, శ్రీచరణ్ వారాంతంలో విహారయాత్ర కోసం ప్లాన్ చేసుకున్నారు. ప్రశాంతంగా గడిపేందుకు ఉత్తరాఖండ్ పర్యటనకు వెళ్లారు. ఇందులో భాగంగా ముందు రోజు (శనివారం) వీరు రుషికేశ్ వెళ్లారు. అక్కడ పలు ప్రాంతాలను సందర్శించారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి మసూరీకి చేరుకున్నారు. ఆదివారం రాత్రి సమయంలో మసూరీలోని 'కియానా హోమ్‌స్టే'కు వచ్చారు. అక్కడే ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. అంతవరకు వారి ప్రయాణం చాలా సాఫీగానే, సంతోషంగానే సాగింది.సోమవారం ఉదయం పెను విషాదం : ఆదివారం రాత్రి గదిలోకి వెళ్లిన దంపతుల్లో సోమవారం ఉదయం నాటికి భార్య శవంగా మారింది. ఉదయం కియానా హోమ్‌స్టేలో గాయత్రి స్పృహ లేకుండా పడి ఉందంటూ మసూరీ పోలీసులకు సమాచారం అందింది. ఈ ఊహించని సమాచారంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటిన హోమ్‌స్టేకు చేరుకున్నారు. వారు అద్దెకు తీసుకున్న గదిలోకి వెళ్లి పరిశీలించారు. అయితే, అప్పటికే గాయత్రి మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు.భర్త శ్రీచరణ్ వాదన ఏంటి : ఈ ఘటనపై మృతురాలి భర్త శ్రీచరణ్‌ను పోలీసులు ప్రాథమికంగా విచారించారు. అతడు పోలీసులకు పలు వివరాలు వెల్లడించాడు. "ఆదివారం రాత్రి మేమిద్దరం మద్యం తాగాం. సోమవారం తెల్లవారుజాము వరకు మెలకువగానే ఉన్నాం. ఆ తర్వాత నిద్రపోయాం. ఉదయాన్నే నేను నిద్ర లేచి చూశాను. గాయత్రి స్పృహ లేకుండా పడి ఉంది. ఆమె ముక్కు నుంచి రక్తం కారుతోంది. ఎంత లేపినా ఆమె లేవలేదు" అని శ్రీచరణ్ పోలీసులకు వివరించాడు.పోలీసుల దర్యాప్తులో షాకింగ్ విషయాలు : ఘటనా స్థలాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించినప్పుడు షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు గదిలోకి వెళ్లేసరికి గాయత్రి మృతదేహం నేలపై పడి ఉంది. ఆమె మృతదేహంపై కనీసం దుస్తులు కూడా లేవని పోలీసులు తెలిపారు. అలాగే మంచంపై ఉన్న దుప్పటిని కూడా పోలీసులు పరిశీలించారు. ఆ దుప్పటిపై రక్తపు మరకలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.కన్నీరుమున్నీరుగా కుటుంబ సభ్యులు : ఘటనా స్థలంలో ఆధారాలను పోలీసులు సేకరించారు. గాయత్రి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే ఆమె మరణానికి గల కచ్చితమైన కారణాలు బయటపడతాయని పోలీసులు చెబుతున్నారు. శ్రీచరణ్‌ను అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారిస్తున్నారు.

# స్కై డైవింగ్ శిక్షణ విమానం కూలి యూఎస్ లో కర్నూలు వాసి మృతి

**యూఎస్ లో శిక్షణ విమానం కూలి**

**సాయి కార్తీక్ వర్మ దుర్మరణం**

**మూడేళ్ల క్రితం ఎంఎస్**

**చేయడానికి యూఎస్ వెళ్లిన కార్తీక్**



ఉద్యోగం కోసం అమెరికాకు వెళ్లిన కర్నూలు జిల్లా యువకుడు అక్కడ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. అమెరికాలోని కాన్సాస్ స్టేట్‌లో స్కై డైవింగ్ శిక్షణ విమానం కూలిపోయిన ఘటనలో ఆ యువకుడు దుర్మరణం చెందడం బాధాకరం. కర్నూలులో ఉంటున్న తల్లిదండ్రులకు ఈ విషయం ఒక రోజు ఆలస్యంగా తెలిసింది.కర్నూలు జిల్లా కౌతాళం మండలం రాజానగర్ క్యాంపునకు చెందిన దాట్ల సాయి కార్తీక్‌వర్మ(24) ఎంఎస్ చేయడం కోసం మూడేళ్ల క్రితం యూఎస్ వెళ్లాడు. అతని తండ్రి బ్రమణ్యంరాజు టీడీపీ నేత. కార్తీక్‌వర్మ భీమవరంలో సీఎస్ఈ బీటెక్ పూర్తిచేసిన అనంతరం 2023లో ఎంఎస్ చేయడానికి అమెరికాకు వెళ్లారు. ఎంఎస్ పూర్తయ్యాక కార్తీక్‌కు ఉద్యోగం లభించలేదు. దీంతో ప్రస్తుతం కాన్సాస్‌లో ఉంటూ ఓ తాత్కాలిక ఉద్యోగం చేస్తున్నాడు.స్కైడైవింగ్‌లో శిక్షణ: ఎంఎస్ చేసినా ఉద్యోగం లభించకపోవడంతో స్కైడైవింగ్‌లో శిక్షణ పొందుతున్నాడు. త్వరగా ఉద్యోగం వస్తుందనే ఆలోచనతోనే ఓ స్కై డైవింగ్ శిక్షణ సంస్థలో చేరాడు. ఆదివారం ఉదయం శిక్షణలో భాగంగా టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే విమానం కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదాన్ని మరో గ్రూపులో ఉన్న కొద్దిమంది తెలుగు విద్యార్థులు గుర్తించారు. ఈ ప్రమాదంలో 12 మంది పూర్తిగా కాలిపోయారని వారు తెలియజేశారు.ఒక్కరోజు ఆలస్యంగా సమాచారం: రెండ్రోజుల క్రితం అంటే ఆదివారం ఉదయం ప్రమాదం జరిగితే కార్తీక్‌వర్మ తల్లిదండ్రుల ఫోన్ నంబర్లను తెలుసుకుని వారికి సమాచారం ఇవ్వడానికి దాదాపు ఒక రోజు సమయం పట్టింది. దాంతో సోమవారం మధ్యాహ్నం సుబ్రమణ్యంరాజుకు సమాచారం అందింది. భార్య అనారోగ్యం దృష్ట్యా ఆమెను స్వగ్రామమైన పశ్చిమగోదావరి జిల్లా దువ్వకు తీసుకెళ్లి ఆపై అక్కడ చెప్పారు. ఆ తర్వాత రోజైన మంగళవారం ఉదయం వారందరికీ సమాచారాన్ని చేరవేయడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# 11 రోజులైనా జ్ఞానేశ్వరి జాడలేదు



**పాప ఆచూకీ కోసం బొమ్మల ఏర్పాటు**

బాలిక అదృశ్యమైన ప్రాంతంలో అడవి జంతువులు, కొండచిలువ ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసుల పరిశీలన – థర్మల్ డ్రోన్లతో రాత్రింబవళ్లు గాలింపు – అపహరణ కోణంలోనూ ప్రత్యేక దర్యాప్తు కాకినాడ జిల్లా తుని మండలం దొండవాక పంచాయతీ సీహెచ్ అగ్రహారానికి చెందిన రెండేళ్ల చిన్నారి సుంకర జ్ఞానేశ్వరి అదృశ్యమై 11 రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ప్రతి రోజు ఏదో ఒక సమాచారం వస్తుందేమోనని ఆశగా ఎదురుచూస్తున్న తల్లిదండ్రులకు చివరకి నిరాశే మిగులుతోంది. చిన్నారి కోసం పోలీసులు, ప్రత్యేక బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ ఇప్పటివరకు పాప విషయంలో ఎలాంటి కీలక ఆధారాలు కూడా లభించలేదు.'నా జానూను తీసుకురండి'.. తల్లి ఆవేదన : కన్నబిడ్డ కోసం జానూ తల్లి గుండె ముక్కలవుతోంది. ఇంటి ముందు ఆడుకుంటూ కనిపించిన చిన్నారి ఒక్కసారిగా కనిపించకుండాపోవడంతో ఆమె జీవితం శోకసంద్రంగా మారింది. ప్రతి అడుగులోనూ జానూ జ్ఞాపకాలే వెంటాడుతున్నాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. 'నా పాప ఎక్కడ ఉన్నా క్షేమంగా ఉండాలి, ఒక్కసారి నా కళ్ల ముందు కనిపిస్తే చాలు' అంటూ తల్లి కన్నీటి పర్యంతమవుతున్న దృశ్యాలు స్థానికులను కలచివేస్తున్నాయి. గ్రామంలో ఎవరైనా కనిపించినా, ఏ వాహనం వచ్చినా పాప గురించిన సమాచారం చెబుతారేమోనని ఆమె ఆశగా ఎదురుచూస్తోంది.అడవి జంతువుల కోణంలోనూ దర్యాప్తు : చిన్నారి అదృశ్యమైన ప్రాంతానికి సమీపంలో తోటలు, కొండ ప్రాంతాలు ఉండటంతో అడవి జంతువుల ప్రమేయం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేపట్టారు. బాలిక ఆనవాళ్లు లభించిన ప్రాంతంలోని ఇనుప కంచె వద్ద రెండు బొమ్మలను అమర్చి వాటిలో మాంసాహారం ఉంచారు. ఆ వాసనకు జంతువులు వస్తే కెమెరాల్లో నమోదు కావచ్చన్న ఉద్దేశంతో చుట్టుపక్కల ప్రత్యేక కెమెరాలను ఏర్పాటు చేశారు.థర్మల్ డ్రోన్లతో రాత్రింబవళ్లు గాలింపు : అర్ధరాత్రి, తెల్లవారుజామున థర్మల్ డ్రోన్లతో పాటు రాత్రివేళల్లో కూడా స్పష్టంగా చిత్రీకరించే కెమెరాల సహాయంతో చుట్టుప్రక్కల ప్రాంతాలన్నీ పరిశీలిస్తున్నారు. డీఎస్పీ తిలక్ తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు 6 కిలోమీటర్ల పరిధిలో గాలించగా, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు దాదాపు 10 కిలోమీటర్ల వరకు విస్తృతంగా అన్వేషించాయన్నారు.అపహరణ కోణంలోనూ ప్రత్యేక దర్యాప్తు : చిన్నారి ఇనుప కంచె దాటి వెళ్లిన తర్వాత ఎవరైనా ఎత్తుకెళ్లి ఉండవచ్చనే అనుమానంతో ప్రత్యేక బృందాలు కేడీపేట వరకు వెళ్లి విచారణ జరుపుతున్నాయి. ఇప్పటివరకు సుమారు 170 ఫోన్ కాల్స్‌ను విశ్లేషించి సంబంధిత వ్యక్తులను నాలుగు బృందాలు ప్రశ్నిస్తున్నాయి. అలాగే 15 రోజుల క్రితం ప్రాంతానికి వచ్చిన సంచార జాతుల వ్యక్తుల కదలికలపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.ప్రతి క్షణం ఉత్కంఠే : ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. హోంమంత్రి వంగలపూడి అనిత కూడా జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో మాట్లాడి దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. జానూ ఆచూకీ కోసం అధికారులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తుండగా, తల్లి కళ్లలో మాత్రం ఒక్కటే ఆశ కనిపిస్తోంది. 'నా బిడ్డ తిరిగి వస్తుంది' అన్న నమ్మకం ఆ తల్లి మనస్సులో గూడుకట్టుకొని ఉంది. ప్రస్తుతం ఆ కుటుంబం ప్రతి క్షణం ఉత్కంఠ, ఆవేదన మధ్య గడుపుతోంది.

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

**గోవా నెట్‌వర్క్‌ను ఛేదించిన ఈగిల్, టాలీవుడ్‌కు లింకులు!**

గోవా కేంద్రంగా హైదరాబాద్‌కు మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న భారీ నెట్‌వర్క్‌ను తెలంగాణ 'ఈగిల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) దళాలు ఛేదించాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా 19 మంది డ్రగ్స్ వినియోగదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దందాలో టాలీవుడ్ వర్గాలకు కూడా ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో తీవ్ర కలకలం రేగుతోంది.వివరాల్లోకి వెళితే.. 'ఈగిల్' వాట్సాప్ హెల్ప్‌లైన్‌కు అందిన సమాచారంతో అధికారులు లోతైన దర్యాప్తు చేపట్టారు. గోవాలోని వాగేటర్ బీచ్ సమీపంలోని ఒక హాస్టల్‌లో నివసిస్తూ కొమ్మరాజు చక్రపాణి అలియాస్ చక్రి, అతని స్నేహితుడు హర్షిత్ రెడ్డి ఈ నెట్‌వర్క్‌ను నడుపుతున్నట్లు గుర్తించారు. వీరు బెంగళూరు నుంచి కొకైన్, ఎండీఎంఏ పిల్స్, ఎల్ఎస్డీ వంటి మాదకద్రవ్యాలను కొనుగోలు చేసి గోవా మీదుగా హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు. అదేవిధంగా, ఒడిశా నుంచి హ్యాష్ ఆయిల్‌ను తెప్పించి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.నిందితుల ఫోన్ కాల్స్, డిజిటల్ ఆధారాలను విశ్లేషించిన అధికారులు.. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ (మల్కాజ్‌గిరి), ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లతో పాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో సుమారు 44 మంది వినియోగదారులను గుర్తించారు. జూన్ 15న 15 ప్రత్యేక బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించి 19 మందిని అదుపులోకి తీసుకున్నాయి. వీరిలో 14 మందికి గంజాయి (టీహెచ్‌సీ), మరొకరికి గంజాయితో పాటు మెథాంపెటమైన్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరందరికీ తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్



నిర్వహించిన పోలీసులు, అనంతరం డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించనున్నారు.పట్టుబడిన వారు చక్రి, హర్షిత్ రెడ్డిల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో అంగీకరించారు.

# లంచాలు ఆర్జించే అధికారులపై అవినీతి నిరోధక శాఖ కొరడా

**ప్రభుత్వ స్వేచ్ఛతో దూకుడు పెంచిన ఏసీబీ**

**గడిచిన సంవత్సరాల్లో రికార్డు స్థాయిలో కేసులు నమోదు**

**ముందు వరుసలో పోలీసు, రెవెన్యూ శాఖలు**

**అభివృద్ధి పనుల పేరుతో అవినీతికి పాల్పడుతున్న అధికారులు**

**తెలంగాణలో ఏసీబీ తాజా దాడులు**

ప్రస్తుతం కొందరు అధికారులు చాప కింద నీరులా అవినీతికి పాల్పడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా లంచాలు తీసుకుంటూ అక్రమంగా ఆస్తులను పోగేసుకుంటున్నారు. ఇలాంటివి అధికమవుతుండటంతో అవినీతి నిరోధకశాఖ వీటిపై దృష్టిసారించింది. గడచిన 13 రోజుల్లోనే ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు మూడు నమోదు చేసి అధికారుల చిట్టా బయటపెట్టింది. అక్రమార్కులపై ఏసీబీ కొరడా ఝళిపిస్తుండటంతో అంతా అప్రమత్తమవుతున్నారు.అధికారిక లెక్కల ప్రకారం గడిచిన 13 రోజుల్లో ఏసీబీ రూ.36.9 కోట్ల అక్రమార్జనను గుర్తించింది. లంచాలు తీసుకొని దొరికిన వారిలో, ఎవరి ఆస్తిని లెక్కించినా మార్కెట్ విలువ ప్రకారం రూ.100 కోట్లకు పైనే ఉంటుందని తేలింది. కాళేశ్వరం మాజీ ఈఎన్సీలు మురళీధర్‌రావు, భూక్యా హరిరామ్, ఇరిగేషన్ ఈఈ నూనె శ్రీధర్ నుంచి ఇటీవల అనిశాకు చిక్కిన, హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు జనరల్ మేనేజర్ అనంత లక్ష్మీకుమార్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మర్రి వంశీమోహన్, ఈ నెలలో దొరికిన భుజంగరావు, మోహన్ నాయక్, నరహరిరావుల ఉదంతాలే ఇందుకు నిదర్శనం.లంచాలు తీసుకొని ఏసీబీకి చిక్కుతున్న వారిని గమనిస్తే అధికంగా ప్రజలతో ప్రత్యక్షంగా సంబంధాలు ఉన్న అధికారులే అధికంగా ఉన్నారని తెలుస్తోంది. వీరంతా ప్రజలను లంచాలు ఇవ్వాలని పీడిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ సంవత్సరం ఏసీబీ చేసిన రైడ్లలో పోలీసు అధికారులే ఎక్కువగా ఉన్నారు. అన్యాయం జరిగిందని పోలీసుల దగ్గరకు వెళ్తే, అమాయకుల దగ్గర నుంచే పైసలు లాగుతున్నారనే విమర్శలు బలంగా ఉన్నాయి. ఈ ఏడాది జూన్ 16 వరకు ఏకంగా 14 కేసులు పోలీసులపైనే నమోదు అయ్యాయి.పోలీసుల తర్వాత అధికంగా లంచాలకు పాల్పడుతున్నది రెవెన్యూశాఖ. ప్రతి కుటుంబానికి నిత్య జీవితంలో రెవెన్యూ శాఖతో సంబంధం ఉంటుంది. దీనివల్ల ప్రతి ఒక్కరి దగ్గర ఎంతో కొంత లంచాలు తీసుకొనేందుకే మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇక నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో పంచాయతీ వ్యవహారాలను చూసేందుకు చాలా వరకు ప్రజలను లంచం అడుగుతున్నారు. ఈ విధంగా ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకొని దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఇదంతా అవినీతికి పరాకాష్ఠగా మారింది.అక్రమార్జనలో అధికంగా లాగుతుంది మాత్రం అభివృద్ధి పనులు చేయిస్తున్న అధికారులనే తెలుస్తోంది. ఎందుకంటే ప్రభుత్వాలు రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులను చేపడుతున్నాయి. ఈ బాధ్యతలు తీసుకున్న అధికారులు అక్రమంగా లబ్ధి పొందుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం నీటిపారుదలశాఖ చేసిన విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావు వద్ద రూ.9.42 కోట్లు గుర్తించగా, ఈఈగా పనిచేసిన నూనె శ్రీధర్ వద్ద రూ.7 కోట్లు, కాళేశ్వరం ఈఎన్సీగా పనిచేసిన భూక్యా హరిరామ్ వద్ద రూ.5.26 కోట్ల ఆక్రమాస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు.రోడ్లు, భవనాల అభివృద్ధి అంటూ అధికారులు అందినకాడికి దోచుకుంటున్నారు. వీటికి సంబంధించిన ఉదంతాలు ఇటీవలి కాలంలో ఎన్నో బయటపడ్డాయి. మహబూబ్‌నగర్ రవాణాశాఖ ఉప కమిషనర్ కిషన్ రూ. 12.72 కోట్లు కూడబెట్టినట్లు బయటపడింది. ఈ నెలలో అదనపు ఎస్పీ (సస్పెన్షన్) భుజంగరావు రూ.5.92 కోట్లు, రోడ్లు, భవనాల శాఖ ఈఎన్సీ మోహన్‌నాయక్ రూ.17.94 కోట్ల అక్రమార్జన వెలుగులోకి వచ్చింది. తాజాగా మంగళవారం చిక్కిన ల్యాండ్ అండ్ సర్వే డిపార్ట్‌మెంట్ డీడీ సుంకరి నరహరిరావు అక్రమార్జన రూ.13.05 కోట్లుగా తేల్చారు. ఈ ముగ్గురి ఆస్తుల విలువ బహిరంగ మార్కెట్లో కనీసం రూ.500 కోట్లు ఉంటుంది.ఇలాంటి ఘటనలు అధికమవుతుండటంతో ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. దీంతో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ క్రమంలో అక్రమార్కుల చిట్టా ఒక్కొక్కటిగా బయటకు వస్తోంది. 2020లో ఈ కేసులు కేవలం 94 నమోదయ్యాయి. గత ఏడాది ఈ సంఖ్య 199కి చేరింది. అంటే ప్రతి రెండు రోజులకు ఒక కేసు చొప్పున వెలుగులోకి వస్తున్నాయి. అయినప్పటికీ కొంతమంది అధికారులు భయం లేకుండా యూపీఐ ద్వారా లంచాలకు పాల్పడుతున్నారు. వరంగల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పుడు అక్కడున్న ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్‌లకు ఏజెంట్లు ఏడాది కాలంలో రూ.42,03,125 చెల్లించినట్లు గుర్తించారు.పోలీసు డిపార్ట్‌మెంట్‌లో 14 కేసులు, రెవెన్యూలో 13, మున్సిపల్ శాఖలో 8, పంచాయతీరాజ్‌లో 8, విద్యాశాఖలో 6 కేసులు నమోదు అయ్యాయి. 2026 లో ఇలా రూ.36,92,84,217 విలువైన ఆస్తులు గుర్తించింది. అధికారిక విలువ ఇంతకు పదిరెట్లకు పైమాటే. 2025లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ రూ.96,13,50,554 విలువైన ఆస్తుల్ని గుర్తించింది. అనధికారికంగా వీటి విలువ కనీసం రూ.వెయ్యి కోట్లు ఉంటుంది.

# తెలంగాణలో 89 లక్షల ఓటర్ల వివరాల్లో తేడాలు

**సరైన గుర్తింపు పత్రాలు లేకుంటే ఓట్లు గల్లంతే!**

**ఈసారి ఓటర్లకు సవాలుగా మారనున్న సర్ ప్రక్రియ**

**2025లోని 3,38,29,018 మంది ఓటర్లలో కేవలం 2,36,54,232 మంది మ్యాపింగ్**

**సరైన గుర్తింపు పత్రాలు లేకుంటే ఓట్లు గల్లంతవుతాయని ఆందోళన**

**తెలంగాణ ఓటర్ల జాబితాలో తేడా**



ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓటర్లకు ఒక పెద్ద సవాలుగా మారనుంది. 2025 ఓటర్ల జాబితాలోని 30 శాతం వరకు పేర్లు, 2002లో నిర్వహించిన సర్ జాబితాతో మ్యాపింగ్ జరగలేదు. మ్యాపింగ్ అయిన చాలా మంది ఓటర్ల వివరాలలో తప్పులు ఉన్నాయని ఎన్నికల సంఘం అధికారులు గుర్తించారు. ఈ నెల 25వ తేదీ నుంచి జరగనున్న సర్ ప్రక్రియ వల్ల వీరందరిపై ప్రభావం పడనుంది. 2025 జాబితాలోని 3,38,29,018 మంది ఓటర్లలో, కేవలం 2,36,54,232 మందిని మాత్రమే గుర్తించారు. వీరిలో 89,44,713 మంది వివరాలలో పలు వ్యత్యాసాలను అధికారులు గుర్తించారు. ఈ ఓటర్లు సరైన గుర్తింపు పత్రాలను సమర్పించకపోతే, వారిని జాబితా నుంచి తొలగించే అవకాశాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లలో మరో 1,01,74,786 మందిని అన్‌మ్యాపింగ్ జాబితాలో చేర్చారు.ఈ ఓటర్లలో చాలా మంది ఎన్యూమరేషన్ పత్రాలను నింపితే వారికి నోటీసులు అందే అవకాశం ఉంది. అప్పుడు వారు సర్టిఫికెట్లు సమర్పించాల్సి ఉంటుంది. మ్యాపింగ్‌తో పాటు అన్‌మ్యాపింగ్‌లో కూడా లోపాలు ఉన్నట్లు మొత్తం 1,91,19,499 మంది ఓటర్లు గుర్తించారు. కొన్ని చోట్ల మ్యాపింగ్ ప్రక్రియ సరిగ్గా జరగలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల ఓటర్లు ప్రభావితం కావచ్చని రాజకీయ పార్టీలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.నారాయణపేట జిల్లాలోని మక్తల్ నారాయణపేట నియోజకవర్గాల్లోని మొత్తం 4,95,581 మంది ఓటర్లలో, 4,23,118 మంది (85.38 శాతం) ఓటర్లను మ్యాపింగ్ చేశారు. మ్యాపింగ్ జరిగిన ఓటర్లలో, 1,87,149 మంది వివరాలలో వివిధ లోపాలను కనుగొన్నారు. అన్‌మ్యాపింగ్‌లో మరో 72,463 మంది ఓటర్లు ఉన్నారు. ఈ ప్రాంతంలో వలస కార్మికులు, పేదవారు అధిక సంఖ్యలో ఉన్నారు. రాబోయే ఎస్ఐఆర్ (సర్) వల్ల వీరే ఎక్కువగా ప్రభావితం అవుతారని స్థానిక ప్రచారం జరుగుతోంది.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భాగమైన నిర్మల్‌లో 2,64,309 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,12,270 మంది జాబితాలో ఉన్నట్టు గుర్తించారు. అయినా వీరిలో 95,439 మంది ఓటర్ల వివరాలలో తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 2,50,455 మంది ఓటర్లలో 1,61,056 మందిని గుర్తించగా, వారిలో 71,000 మంది వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు.ఆరు నియోజకవర్గాల్లో 12,53,284 మంది ఓటర్ల గుర్తింపు : నిజామాబాద్ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో 14,39,900 మంది ఓటర్లు ఉన్నారు. బీఎల్‌వోలు 12,53,284 మంది ఓటర్లను గుర్తించారు. వీరిలో 5,07,143 మంది వివరాలలో వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు.రాష్ట్రంలో ఓటర్ల వివరాలలో అత్యధిక వ్యత్యాసాలు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఉన్నాయి. ఐదు నియోజకవర్గాల్లోని మొత్తం 29,78,532 మంది ఓటర్లలో, 12,89,802 మందిని గుర్తించారు. వీరిలో 8,38,150 మంది వివరాలు తప్పుగా ఉన్నాయి. వీరంతా ఎన్నికల సంఘం ప్రకటించిన గుర్తింపు కార్డులలో ఒక దానిని సమర్పించాల్సి ఉంటుంది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, హైదరాబాద్ సంగారెడ్డి జిల్లాల్లో గుర్తించిన ఓటర్ల వివరాలలో కూడా అనేక వ్యత్యాసాలు ఉన్నాయి.

# ఎముకల నుంచి టక్ టక్‌మని శబ్దం వస్తుందా.. ఇదే కారణం.. ఈ ఫుడ్స్ మానేయకుంటే డేంజరే!



కూర్చున్నా, లేచినా కాస్త కదిలినా ఒంట్లోని ఎముకల నుంచి టక్ టక్ మనే క్రాక్ అవుతున్న శబ్దం వస్తుంటుంది. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటుంటారు. కానీ ఇది త్వరలోనే మీరు అనారోగ్యం బారిన పడబోతున్నారని తెలిపే సంకేతం. ఒంట్లో వాతం ఎక్కువైతే ఎముకల నుంచి ఇలాంటి శబ్దం వస్తుంటుంది. అంతేకాదు అధిక వాతం వల్ల కలిగే సమస్యలు, అవి కీళ్ళ నొప్పులు, ఎముకల రాపిడి వంటివి, రోజువారీ జీవితాన్ని ఇబ్బందికరం చేస్తాయి. ఇలాంటి సమస్యలున్న వారు రాత్రి భోజనాన్ని త్వరగా పూర్తి చేయడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ అలవాటు శరీరానికి ఆహారాన్ని సరిగా జీర్ణం చేసుకునేందుకు తగిన సమయాన్ని అందిస్తుంది. వాతం ఉన్నవారు రాత్రి భోజనాన్ని ముందుగానే చేయడం మంచిది. ఇది జీర్ణవ్యవస్థకు ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేసేందుకు తగిన సమయాన్ని ఇస్తుంది. కడుపులో ఆహారం చేరడం, జీర్ణం కావడం, పోషకాలను శోషించడం వంటి ప్రక్రియలను సులభతరం చేస్తుంది. అలాగే, రాత్రి భోజనం తర్వాత మరుసటి రోజు ఉదయం అల్పాహారం వరకు ఎక్కువ సమయం లభించడం వల్ల జీర్ణవ్యవస్థ స్వీయ-మరమ్మత్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు తగ్గి, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల

రాత్రి త్వరగా భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. భోజనం, నిద్ర మధ్య కనీసం మూడు గంటల వ్యవధి ఉండటం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకుని విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ ప్రక్రియ నిద్రను భంగం చేసి, నిద్రలేమి సమస్యను తెచ్చిపెడుతుంది. కాబట్టి, గాఢ నిద్ర కోసం రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 లేదా 8 గంటలలోపు పూర్తి చేయడం మంచిది.

### వాత సమస్యలు

శరీరంలో వాతం అధికంగా ఉన్నప్పుడు కీళ్ళ నొప్పులు, ఎముకల నుండి శబ్దాలు, మోకాళ్ళలో జిగురు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు ఎముకల రాపిడికి దారితీసి తీవ్ర నొప్పిని కలిగిస్తాయి. అధిక వాతం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి సహజమైన చిట్కా ఒకటి ఉంది, దీనిని 15 రోజుల పాటు క్రమం తప్పకుండా అనుసరిస్తే గణనీయమైన ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### కడుపు ఉబ్బరం

వాతం జీర్ణవ్యవస్థలో చిక్కుకోవడం వల్ల కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఇది కడుపులో బరువుగా, ఉబ్బిన భావనను కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో, కడుపు పరిమాణం పెరిగినట్లు కనిపిస్తుంది, దీనిని డిస్టెన్షన్ అంటారు. ఇది ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (%×దీూ%) వంటి జీర్ణ సమస్యల వల్ల తీవ్రమవుతుంది.

### వాత నొప్పులకు సహజ చిట్కా

సొంఠి 50 గ్రాములు, మెంతులు 50 గ్రాములు, వాము 50 గ్రాములు తీసుకుని, వీటిని కలిపి మెత్తని పొడిగా చేయాలి. ఈ పొడిని రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టీస్పూన్ కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె లేదా బెల్లం పొడి జోడించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం జోడించకుండా, తేనెను మితంగా ఉపయోగించడం లేదా సాదా పొడిని తీసుకోవడం మంచిది. ఈ చిట్కా కీళ్ళ నొప్పులు, వాత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### వాతం పెంచే ఆహారాలు

### అధిక ఫైబర్ ఆహారాలు

బీన్స్, బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ఆస్పరాగస్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. ఇవి రాఫినోస్ అనే కాంప్లెక్స్ షుగర్‌ను కలిగి ఉంటాయి, ఇది చిన్న ప్రేగులలో జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవుతుంది, ఫలితంగా హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వాయువులు ఏర్పడతాయి.

### లాక్టోస్ కలిగిన ఆహారాలు

పాలు, జున్ను, ఐస్‌క్రీమ్ వంటి డైరీ ఉత్పత్తులలో లాక్టోస్ ఉంటుంది. లాక్టేస్ ఎంజైమ్ లోపం ఉన్నవారిలో (లాక్టోస్ అసహనం) ఈ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. లాక్టోస్ జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా ఫెర్మెంట్ అవుతుంది, దీనివల్ల వాతం ఏర్పడుతుంది.

### ఫ్రక్టోస్, సార్బిటాల్ కలిగిన ఆహారాలు

ఆపిల్, పీచ్, బనానా, రైసిన్స్ వంటి పండ్లలో ఫ్రక్టోస్, సార్బిటాల్ అనే సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి కొందరిలో జీర్ణం కాక వాతాన్ని పెంచుతాయి. సార్బిటాల్ చక్కెర రహిత గమ్, క్యాండీలలో కూడా ఉంటుంది, ఇది పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతుంది.

### కార్బోనేటెడ్ పానీయాలు

సోడా, బీర్, స్పార్క్లింగ్ వాటర్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు గాలిని జీర్ణవ్యవస్థలోకి పంపుతాయి, దీనివల్ల త్రేన్పులు, ఉబ్బరం పెరుగుతాయి. ఈ పానీయాలు అధిక గాలిని మింగడానికి కూడా కారణమవుతాయి.

### గ్లూటెన్ కలిగిన ఆహారాలు

గోధుమలు, బార్లీ, రై వంటి గ్లూటెన్ కలిగిన ధాన్యాలు సెలియాక్ వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారిలో వాతాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతాయి.

# ఉదయం పరగడుపున ఈ నీళ్లు తాగితే బరువు తొందరగా తగ్గుతారు..!



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరంలో ఉన్న కొవ్వు, విష పదార్థాలను త్వరగా కరిగించడంలో సహాయపడతాయి. మరోవైపు తేనె తాగితే శరీరం వెంటనే శక్తివంతం అవుతుంది. ఈ రెండు పదార్థాలు కలిపి తాగడం వల్ల జీవక్రియలు వేగంగా జరిగి శరీరంలోని వాడిన కేలరీలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగడం ప్రారంభిస్తే.. వారు త్వరగా ఫలితాలు గమనిస్తారు. ఇది రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో చెడు కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే.. శరీరంలో ఉన్న అన్ని విష పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. దీని వల్ల శరీరం శుభ్రంగా ఉంటూ.. ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగడం కూడా చాలా ప్రయోజనకరమైనది. వేడి నీటిలో ఈ రెండు పదార్థాలను కలిపి తాగడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది. అలాగే వేడి నీటిలో కలిపి తాగడం వల్ల డీటాక్స్ విధానం మరింత బాగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. నిమ్మ తేనె నీటిని ఏ సమయమైనా తాగవచ్చు. అయితే ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ఉదయం తీసుకున్నప్పుడు శరీరంలో డిటాక్స్ విధానం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే ఈ నీరు మధ్యాహ్నం లేదా రాత్రి కూడా తాగవచ్చు. ఇది శరీరానికి శక్తినిస్తుంది.. రాత్రిపూట ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిమ్మ తేనె నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనది అయినప్పటికీ.. దాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ సమస్యలు ఏర్పడవచ్చు. కాబట్టి దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. రోజులో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఈ నీరు తాగడం సరిపోతుంది.

# కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే

కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.



అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

# ఫ్రిజ్ లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా అయితే ఇది మీ కోసమే



ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి. మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి. ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

# జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వ జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వ చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వ ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వ ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వ ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వ జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వ జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

# పొడవైన జుట్టు సీక్రెట రోజ్ వాటర్ ఇలా రాస్తే ఒక్క వెంట్రుక కూడా రాలదు జుట్టు పెరుగుతూనే ఉంటుంది



ఇప్పటి వరకు మీరు రోజ్ వాటర్‌ని చర్మ సౌందర్యం కోసం మాత్రమే వాడి ఉంటారు. కానీ.. రోజ్ వాటర్‌ని కేశ సౌందర్యం కోసం వాడుకోవచ్చునని మీకు తెలుసా..? రోజ్ వాటర్ లో కొన్ని పదార్థాలను కలిపి రాస్తే కచ్చితంగా జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ వాడితే జుట్టు రాలడం సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. అయితే, జుట్టు సంరక్షణ కోసం రోజ్ వాటర్‌ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం... రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, బి3, సి , విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జుట్టుకు రోజ్ వాటర్ అప్లై చేయటం వల్ల సహజ మెరుపును అందిస్తుంది. వెంట్రుకలను మృదువుగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని అరికట్టి, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రోజ్ వాటర్ కుదుళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని టైట్‌గా మారుస్తుంది. అధిక నూనెను గ్రహించేస్తుంది. అంతేకాదు రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కుదుళ్ల దురదను తగ్గించేస్తుంది. చుండ్రుతో చికాకు కూడా ఉండదు. రోజ్ వాటర్ జుట్టుకు ఉపయోగించడం వల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్య కూడా తగ్గుతుంది. జుట్టు రాలే సమస్యను కూడా రోజ్ వాటర్ తగ్గిస్తుంది. ఇందులో కుదుళ్ల ఆరోగ్యానికి తోడ్పడే గుణాలు ఉంటాయి. రోజ్ వాటర్‌ని తలకు అప్లై చేయటం వల్ల ఇది తల చర్మాన్ని శుభ్రపరిస్తుంది. జుట్టుకు తగిన తేమను అందిస్తుంది. ఇందుకోసం తలచర్మానికి రోజ్‌వాటర్ నేరుగా అప్లై చేయవచ్చు అంటున్నారు నిపుణులు. తలంతటికీ రోజ్ వాటర్ అప్లై చేసిన తరువాత రెండు, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల తలలో రక్త ప్రసరణను మెరుగుపరచి జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తలను కిందికి వంచి రోజ్ వాటర్‌తో తలచర్మాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల రక్తప్రసరణను వేగంగా పెంచుతుంది. ఇందుకోసం మీ తలకు సరిపడా రోజ్ వాటర్, ఆలివ్ ఆయిల్ లేదంటే కొబ్బరినూనె కలిపి హెయిర్ మాస్క్‌గా అప్లై చేసుకోవాలి. స్మూత్‌గా మాసాజ్ చేసుకుని 30 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తరువాత తేలిక పాటి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే మీ జుట్టు మృదువుగా మెరిసేలా చేస్తుంది.

# పాలబువ్వ మీకూ ఇష్టమా..? ఇకపై తినే ముందు ఈ విషయం గుర్తుంచుకోండి..

మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.



### పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

### కొత్త బాస్ ఎవరో తెలుసా..?

### ఎవరికి మంచిది కాదు?

పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# బంగారం ధరలు ఢమాల్

పశ్చిమాసియాలో నెలకున్న పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో బంగారం ధరలు నేల చూపులు చూస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రపంచ వ్యాప్తంగా బులియన్ మార్కెట్ తీవ్ర ఒడిదుడుకులకు లోనవతూ వస్తోంది. ధరలు గత వారం రోజుల పాటు నింగిని తాకాయి. అయితే ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరిందనే వార్తల మధ్య డాలర్ బలం పుంజుకుంది. దీంతో బంగారం నుంచి పెట్టుబడులు డాలర్ వైపు మళ్లాయి. ఈ నేపథ్యంలోనే పసిడి ధరలు కాస్త తగ్గి సామాన్యులకు ఊరటనిచ్చాయి. దేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే..24 క్యారట్ల గ్రాము ధర రూ.27 తగ్గి రూ.15,110 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.25 తగ్గి రూ.13,850 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 18 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.21 తగ్గి రూ.11,332 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.2,700 తగ్గి రూ.15,11,000 వద్ద ట్రేడ్ అవుతోంది. అలాగే 22 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,500 తగ్గి రూ. 13,85,000 వద్ద ట్రేడ్ అవుతోంది. 18 క్యారట్ల బంగారం ధర 100 గ్రాములు రూ.2,100 తగ్గి రూ.11,33,200 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. విజయవాడ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది.చెన్నైలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,53,060 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,40,300 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,17,500 గా నమోదైంది. ూశ్రీంశీ =ఝం మోదీ కొనద్దని చెప్పినా తగ్గేదేలే.. దేశంలో మే నెలలో భారీగా పెరిగిన బంగారం దిగుమతులు.. పసిడి మాత్రం దారుణంగా.. ముంబై నగరంలో నేడు బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,51,250 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.1,38,650 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,13,470 గా నమోదైంది. ఇక అహమ్మదాబాద్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,51,150 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల ధర రూ.1,38,550 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.1,13,370 గా నమోదైంది. మీ ఏరియాలో బంగారం ధరలు తెలుసుకోవాలనుకుంటే ఈ లింక్ మీద క్లిక్ చేసి తెలుసుకోవచ్చు బెంగళూరు నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. కలకత్తా నగరంలో ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం



ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. విశాఖ నగరంలో బంగారం ధరలను ఓ సారి పరిశీలిస్తే.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.270 తగ్గి రూ.1,51,100 దగ్గర ట్రేడ్ అవుతోంది. అలాగే 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.250 తగ్గి రూ.1,38,500 పలుకుతోంది. ఇక 10 గ్రాముల 18 క్యారట్ల బంగారం ధర రూ.210 తగ్గి రూ.1,13,320 గా నమోదైంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఇక బ్యాంకుల ఇష్టం చెల్లదు.. అవసరం లేని పాలసీలు, లోన్లు అంటగట్టొద్దు! - ఆర్‌బీఐ

**బ్యాంకుల మిస్ సెల్లింగ్‌పై ఆర్‌బీఐ కఠిన నిబంధనలు**

**లోన్ కోసం బీమా పాలసీ కొనాలని బలవంతం చేయొద్దు**

**ప్రతి ఉత్పత్తికి విడిగా కస్టమర్ అంగీకారం తప్పనిసరి**

**డిజిటల్ వేదికల్లో మభ్యపెట్టే పద్ధతులపై నిషేధం**

**2027 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు**

బ్యాంకుకు ఓ పనిమీద వెళ్తే మరో ప్రొడక్ట్‌ను అంటగట్టడం, లోన్ తీసుకోవాలంటే బీమా పాలసీ తప్పనిసరి అని చెప్పడం, మొబైల్ యాప్ తెరిస్తే వరుసగా లోన్ ఆఫర్లు చూపించడం వంటి పద్ధతులకు త్వరలో చెక్ పడనుంది. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆర్‌బీఐ కఠిన నిబంధనలను తీసుకొచ్చింది. బ్యాంకులు అనుసరించాల్సిన కొత్త మార్గదర్శకాలు 2027 జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి.ఇప్పటి వరకు బ్యాంకింగ్ రంగంలో తరచూ వినిపించిన ఫిర్యాదుల్లో 'మిస్ సెల్లింగ్' ఒకటి. అంటే వినియోగదారుడికి అవసరం లేని ఫైనాన్షియల్ ప్రొడక్ట్‌ను అమ్మడం. సరైన సమాచారం ఇవ్వకుండా ఒప్పించడం. అనుమతి లేకుండానే పాలసీలు లేదా ఇతర సేవలు జత చేయడం వంటి చర్యలు ఇందులోకి వస్తాయి. ఇలాంటి వ్యవహారాలకు తొలిసారి స్పష్టమైన నిర్వచనం ఇచ్చిన ఆర్‌బీఐ వాటిపై కఠిన వైఖరి అవలంబించింది.కొత్త నిబంధనల ప్రకారం రుణం మంజూరు చేయాలంటే తప్పనిసరిగా బీమా పాలసీ కొనాలని బ్యాంకులు షరతు విధించకూడదు. గృహ



రుణం లేదా వ్యక్తిగత రుణం తీసుకునే సమయంలో బీమా అవసరమైతే వినియోగదారుడు తనకు నచ్చిన సంస్థ నుంచి పాలసీ తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. బ్యాంకు సూచించిన సంస్థ నుంచే కొనాలంటూ ఒత్తిడి చేయడం నిషేధం.వినియోగదారుడి సమ్మతికి కూడా కొత్త నిర్వచనం తీసుకొచ్చింది ఆర్‌బీఐ. ఒక ఉత్పత్తికి ఇచ్చిన అంగీకారాన్ని మరో ప్రొడక్ట్‌ను వర్తింపచేయకూడదు. రుణం తీసుకున్న వ్యక్తికి అదే ఆధారంగా బీమా, పెట్టుబడి పథకాలు లేదా ఇతర ఆఫర్లను పంపడం కుదరదు. ప్రతి ఉత్పత్తికి విడిగా స్పష్టమైన అనుమతి తీసుకోవాల్సిందే.డిజిటల్ వేదికల్లో బ్యాంకులు అనుసరిస్తున్న పలు పద్ధతులపై కూడా ఆర్‌బీఐ దృష్టి పెట్టింది. కస్టమర్లను మభ్యపెట్టేలా కౌంట్‌డౌన్ టైమర్లు చూపించడం, ముందుగానే టిక్ చేసిన ఆప్షన్స్ ఉంచడం, తిరస్కరించే బటన్‌ను గందరగోళంగా చూపించడం, మూసివేయాలనుకుంటే లోన్ పేజీకి తీసుకెళ్లే పాప్‌అప్‌లు చూపించడం వంటి పద్ధతులను నిషేధించింది. లోన్ దరఖాస్తు సమయంలో వినియోగదారుడికి తెలియకుండా బీమా పాలసీని జత చేయడం, చివరి దశలో అదనపు ఛార్జీలను చూపించడం, అత్యవసర హెచ్చరికలా కనిపించే ప్రకటనలు పంపించడం వంటి చర్యలు కూడా ఇక అనుమతించబోవడం లేదు. బ్యాంకుల తరఫున పనిచేసే డైరెక్ట్ సేలింగ్ ఏజెంట్లు, మార్కెటింగ్ ప్రతినిధులపైనా కొత్త నియంత్రణలు అమల్లోకి రానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల మధ్య మాత్రమే వినియోగదారులను సంప్రదించాలి. అనుమతి లేకుండా ఇంటికి లేదా కార్యాలయానికి వెళ్లకూడదు. తమను బ్యాంకు ఉద్యోగులుగా పరిచయం చేసుకోవడం కూడా నిషేధం.ఈ మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి వినియోగదారుడికి తప్పుడు ప్రొడక్ట్‌ను విక్రయించినట్లు తేలితే బ్యాంకు వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలి. వినియోగదారుడు ఎదుర్కొన్న నష్టానికి పరిహారం కూడా ఇవ్వాల్సి రావచ్చు.

# బెంగళూరు రియల్ ఎస్టేట్ షాక్!

**ఇన్వెస్టర్లకు హాట్‌స్పాట్‌గా మారుతున్న కొత్త ఏరియాలు!**

ఐటీ హబ్ అనగానే మనకు గుర్తొచ్చేది బెంగళూరు ఉద్యోగాల కోసమే కాదు, ఇప్పుడు ఇండ్లు కొనాలన్నా, ఇన్వెస్ట్ చేయాలన్నా అందరి చూపు ఈ సిటీ పైనే పడుతోంది. అయితే, ఇప్పటివరకు ఐటీ కంపెనీలు ఉన్న ఈస్ట్ బెంగళూరు (వైట్‌ఫీల్డ్, మరతహళ్లి లాంటి ఏరియాలు) మాత్రమే రియల్ ఎస్టేట్‌లో రారాజుగా ఉండేవి. కానీ, ఇప్పుడు సీన్ పూర్తిగా మారిపోయింది! నైట్ ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్ ప్రకారం, సరికొత్త ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కనెక్టివిటీ కారణంగా బెంగళూరులోని కొన్ని కొత్త ప్రాంతాలు ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ మ్యాగ్నెట్స్‌గా మారిపోయాయి. ఈస్ట్ బెంగళూరును దాటేసిన నార్త్ బెంగళూరు! అవును, బెంగళూరు రియల్ ఎస్టేట్ చరిత్రలో ఇది ఒక పెద్ద మార్పు. మొదటిసారిగా నార్త్ బెంగళూరు ప్రాంతం కొత్త రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ల లాంచ్‌లలోనూ, ఇండ్ల అమ్మకాల్లోనూ ఈస్ట్ బెంగళూరును దాటేసి టాప్‌లోకి దూసుకెళ్లింది. ముఖ్యంగా హెబ్బాల్, తానిసాంద్ర, జక్కూర్, హెన్నూర్, యెలహంక , ఎయిర్‌పోర్ట్ రోడ్డు పరిసర ప్రాంతాలు ఫ్యూచర్ గ్రోత్ డెస్టినేషన్స్‌గా నిలుస్తున్నాయి. కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గరగా ఉండటం, కమర్షియల్ హబ్‌లు వేగంగా పెరగడం , రాబోయే బ్లూ లైన్ మెట్రో ప్రాజెక్ట్ ఈ ఏరియా రూపురేఖలను పూర్తిగా మార్చేస్తున్నాయి. రేసులో తగ్గని సౌత్ బెంగళూరు నార్త్ బెంగళూరు ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, సౌత్ బెంగళూరు రెండో స్థానంలో గట్టి పోటీ ఇస్తోంది. ఒకప్పుడు ఇక్కడ కేవలం మిడిల్ క్లాస్ బడ్జెట్ ఇండ్లు మాత్రమే ఎక్కువగా ఉండేవి. కానీ ఇప్పుడు ఇక్కడి ప్రజల లైఫ్‌స్టైల్ మారిపోయింది. సర్జాపూర్ రోడ్, బేగూర్, ఎలక్ట్రానిక్ సిటీ, బన్నెరఘట్ట రోడ్, కనకపుర రోడ్ వంటి ప్రాంతాల్లో ఇప్పుడు లగ్జరీ , ప్రీమియం అపార్ట్‌మెంట్లు క్యూ కడుతున్నాయి. పెద్ద ఇండ్లు, స్విమ్మింగ్ పూల్స్, జిమ్ వంటి మోడ్రన్ ఫెసిలిటీస్ కావాలనుకునే వారు ఈ ఏరియాల వైపు మొగ్గు చూపుతున్నారు. రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్ల రేంజ్.. పెరిగిన కొనుగోలు శక్తి! ఇప్పుడు బెంగళూరులో ఇల్లు కొనాలనుకునే వారి బడ్జెట్ కూడా బాగా పెరిగింది. ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 1 కోటి నుండి రూ. 5 కోట్ల రేంజ్ ఉన్న ఫ్లాట్స్‌కు విపరీతమైన డిమాండ్ ఉంది. ఐటీ ఉద్యోగుల జీతాలు పెరగడం, క్వాలిటీ లైఫ్ కోసం చూస్తుండటమే దీనికి ప్రధాన కారణం. ఆఫీసులకు దగ్గరగా ఉండటంతో పాటు పిల్లల స్కూళ్లు, హాస్పిటల్స్, షాపింగ్ మాల్స్ అన్నీ అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసిన కమ్యూనిటీలను కొనుగోలుదారులు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.ఇన్వెస్టర్ల విషయానికి వస్తే.. ప్రస్తుతం ఈ కొత్త ప్రాంతాల్లో రేట్లు కాస్త రీజనబుల్‌గా



ఉన్నప్పుడే ఎంటర్ అయి, లాంగ్ టర్మ్‌లో భారీ లాభాలు అందుకోవాలని చూస్తున్నారు. మెట్రో లైన్లు పూర్తయి, కమర్షియల్ యాక్టివిటీ ఇంకా పెరిగితే ఈ ఏరియాల్లో రేట్లు ఆకాశాన్ని తాకడం ఖాయం. కాబట్టి, రియల్ ఎస్టేట్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకునే వారికి బెంగళూరులోని ఈ కొత్త కారిడార్లు ఒక గోల్డెన్ ఛాన్స్ అని చెప్పవచ్చు!

# విప్రో సంచలనం 10,000 మందికి ఏఐ శిక్షణ




క్లాడ్ ఏఐతో ఐటీ రంగంలో కొత్త విప్లవం! ప్రముఖ ఐటీ దిగ్గజం విప్రో ఆంత్రోపిక్ సంస్థతో చేతులు కలిపింది. బెంగళూరు వేదికగా ఒక ప్రత్యేక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ను ప్రారంభించింది. దీని ద్వారా భారతీయ వ్యాపార రంగాల్లో 'క్లాడ్ ఏఐ' వినియోగాన్ని వేగవంతం చేయనున్నారు. రాబోయే 18 నెలల్లో ఏకంగా 10,000 మంది ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని విప్రో లక్ష్యంగా పెట్టుకుంది. గ్లోబల్ క్లయింట్‌లకు అందించే డిజిటల్ సొల్యూషన్స్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. ఇది భారతీయ ఐటీ సేవల రంగంలో ఒక కీలక మలుపుగా మారనుంది. ఈ కొత్త సెంటర్ ద్వారా డిమాండ్ ఎక్కువగా ఉన్న పరిశ్రమల కోసం ప్రత్యేకమైన ఏఐ సొల్యూషన్స్‌ను రూపొందిస్తారు. ముఖ్యంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ వంటి రంగాల్లో పైలట్ ప్రాజెక్టులను మొదలుపెట్టనున్నారు. రిటైల్, టెలికాం రంగాల్లో కూడా వీటిని వేగంగా ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి. క్లాడ్ ఏఐని ఉపయోగించడం ద్వారా కోడింగ్ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు కన్సల్టింగ్ పనులను సులభతరం చేయాలని విప్రో భావిస్తోంది. తద్వారా టెక్ రంగంలోని ఇతర దిగ్గజ సంస్థలతో పోటీని తట్టుకుని నిలబడాలని చూస్తోంది. విప్రో క్లాడ్ ఏఐ జశీజు మరియు ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి సాఫ్ట్‌వేర్ డెలివరీ, మెషిన్ లెర్నింగ్ ఆపరేషన్స్ వంటి కీలక విభాగాల్లో ఉద్యోగులకు శిక్షణ ఇవ్వనున్నారు. సాంప్రదాయ బిల్లింగ్ పద్ధతుల్లో మార్పులు వస్తున్న తరుణంలో, ప్రస్తుత ఉద్యోగులు కొత్త పని విధానాలకు అలవాటు పడటం తప్పనిసరి. ఇకపై ఫ్రెషర్లు ఐటీ రంగంలోకి రావాలంటే ఏఐ పరిజ్ఞానం ఉండటం ప్రాథమిక అవసరంగా మారనుంది. మరోవైపు, అనుభవం ఉన్న నిపుణులు కూడా అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్‌ను నిర్వహించడంలో తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవాల్సి ఉంటుంది. నిరంతర అభ్యాసం ఎంత ముఖ్యమో ఈ మార్పులు స్పష్టం చేస్తున్నాయి. ఫోకస్ ఏరియా బిజినెస్ ఇంపాక్ట్ మరియు రిటైల్ వేగవంతమైన ఆటోమేషన్, మెరుగైన రిస్క్ అసెస్‌మెంట్ స్టాఫ్ ట్రైనింగ్ 18 నెలల్లో 10,000 మంది ఉద్యోగులు కోర్ టీమ్స్ డెలివరీ, కన్సల్టింగ్ మరియు మీూజూం రోల్స్ భవిష్యత్తు అవసరాలు మరియు మార్కెట్ పోటీ ఆంత్రోపిక్‌తో భాగస్వామ్యం ద్వారా విప్రో తన ప్రత్యర్థులకు గట్టి పోటీనిస్తోంది. క్లాడ్ ఏఐలోని 'లార్జ్ కాంటెక్స్ట్ విండో' ఫీచర్ లీగల్ ఇండస్ట్రీకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇది గ్లోబల్ క్లయింట్‌ల కోసం అనుసరించే పాత బిల్లింగ్ పద్ధతులను మార్చే అవకాశం ఉంది. ఇప్పుడు సంస్థలు పని చేసిన గంటల కంటే, వచ్చిన ఫలితాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఈ ఏఐ టూల్స్‌పై పట్టు సాధించిన నిపుణులకు భవిష్యత్తులో మంచి జీతాలు లభించే అవకాశం ఉంది. భారతీయ ఐటీ నిపుణులకు ఒక విషయం స్పష్టం: ఇకపై రీ-స్కిల్లింగ్ అనేది ఆప్షన్ కాదు, తప్పనిసరి. కెరీర్‌లో ఎదగాలంటే కంపెనీలు ప్రవేశపెట్టే కొత్త టూల్స్ గురించి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. రొటీన్ కోడింగ్ పనులను ఏఐ చూసుకుంటుంది కాబట్టి, క్రియేటివ్ ప్రాబ్లమ్ సాల్వింగ్‌కు డిమాండ్ పెరుగుతుంది. ఈ మార్పులకు అనుగుణంగా సిద్ధమైతేనే గ్లోబల్ ఎకానమీలో రాణించగలరు. బెంగళూరులో మొదలైన ఈ ప్రయాణం ఐటీ రంగంలో రాబోయే పెను మార్పులకు నాంది మాత్రమే.

# స్మాల్‌క్యాప్ ఇన్వెస్టర్లకు అలర్ట్

**ఐసీఐసీఐ ఈటీఎఫ్ ఎన్ఎఫ్ఓ నేడే ముగింపు**



మీరు సిద్ధమేనా ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ న్యూ ఫండ్ ఆఫర్ నేటితో ముగియనుంది. దేశంలోని ఎదుగుతున్న కంపెనీల్లో తక్కువ ఖర్చుతో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశం. ఈ ఫండ్ నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఇండెక్స్‌ను కచ్చితంగా అనుసరిస్తుంది. ఆసక్తి గల ఇన్వెస్టర్లు ఈ సాయంత్రం కటాఫ్ సమయం లోపు తమ దరఖాస్తులను పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడే యూనిట్‌కు రూ. 10 చొప్పున ప్రారంభ ధరకే వీటిని పొందే వీలుంటుంది. ఈ ఎన్ఎఫ్ఓ లో ఇన్వెస్ట్ చేయాలంటే వాలిడ్ డీమ్యాట్ మరియు ట్రేడింగ్ అకౌంట్ తప్పనిసరి. వివిధ రంగాలకు చెందిన 250 స్మాల్-క్యాప్ కంపెనీల్లో ఈ ఫండ్ పెట్టుబడులు పెడుతుంది. ఇండెక్స్ ఇచ్చే రాబడులకు సమానంగా రిటర్న్స్ అందించడమే ఈ ప్యాసివ్ స్ట్రాటజీ ప్రధాన లక్ష్యం. వైవిధ్యమైన పోర్ట్‌ఫోలియో ద్వారా అధిక వృద్ధిని ఆశించే వారికి ఇది సరిగ్గా సరిపోతుంది. ఇలాంటి చిన్న కంపెనీలు భవిష్యత్తులో తమ కార్యకలాపాలను విస్తరించి మిడ్-క్యాప్ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుంది. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఈటీఎఫ్ వర్సెస్ ఇండెక్స్ ఫండ్స్ ఈటీఎఫ్ మరియు సాధారణ ఇండెక్స్ ఫండ్ మధ్య ఉన్న తేడాలను ఇన్వెస్టర్లు తప్పక గమనించాలి. ఈటీఎఫ్‌లు స్టాక్ మార్కెట్‌లో షేర్లలాగే ట్రేడ్ అవుతాయి. దీనివల్ల రియల్ టైమ్ ధరలకు వీటిని కొనుగోలు చేసే వెసులుబాటు ఉంటుంది. అయితే, మార్కెట్‌లో ట్రేడింగ్ వాల్యూమ్స్ తక్కువగా ఉన్నప్పుడు కొంత ఇంపాక్ట్ కాస్ట్ ఉండే అవకాశం ఉంది. ఇండెక్స్ ఫండ్లలో ఆటోమేటెడ్ ఎస్ఐపీ సౌకర్యం ఉంటుంది, కానీ ఈటీఎఫ్ ఇన్వెస్టర్లు ప్రతిసారీ మాన్యువల్‌గా కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీనికి సాధారణ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల కంటే ఎక్కువ క్రమశిక్షణ, అవగాహన అవసరం. ఫీచర్ స్మాల్-క్యాప్ ఈటీఎఫ్ ఇండెక్స్ ఫండ్ డీమ్యాట్ ఖాతా తప్పనిసరి అవసరం లేదు ట్రేడింగ్ ధర రియల్ టైమ్ మార్కెట్ ధర రోజు ముగింపు ఎన్ఏవీ పెట్టుబడి విధానం మార్కెట్ ద్వారా కొనుగోలు ఆటోమేటెడ్ ఎస్ఐపీ లార్జ్-క్యాప్ లేదా మిడ్-క్యాప్ ఫండ్లతో పోలిస్తే స్మాల్-క్యాప్ పెట్టుబడుల్లో రిస్క్ (వోలటాలిటీ) కాస్త ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ ఒడిదుడుకులను తట్టుకోగలిగే దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు మాత్రమే ఇది అనువైనది. పన్ను విషయానికొస్తే.. వీటిని ఈక్విటీ అసెట్స్‌గా పరిగణిస్తారు. ఏడాది తర్వాత వచ్చే రూ. 1 లక్ష కంటే ఎక్కువ లాభాలపై 10 శాతం పన్ను వర్తిస్తుంది. మీ ఆర్థిక లక్ష్యాలకు ఈ రిస్క్ సరిపోతుందో లేదో తెలుసుకునేందుకు నిపుణులను సంప్రదించడం ఉత్తమం.1.1ఖ 682 ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 ఈటీఎఫ్: రిస్క్ ఫ్యాక్టర్స్ ఈ ఎన్ఎఫ్ఓ విండో నేటితో ముగుస్తుంది, ఆ తర్వాత కొద్ది రోజుల్లోనే ఇవి స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ అవుతాయి. పెద్ద ఇన్వెస్టర్లు 'క్రియేషన్ యూనిట్స్' ద్వారా నేరుగా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీతో లావాదేవీలు జరపవచ్చు. సాధారణ రిటైల్ ఇన్వెస్టర్లకు ఇండెక్స్ ఫండ్ వెర్షన్ సులభమైన ఎంపిక కావచ్చు. దీనివల్ల ప్రతిరోజూ మార్కెట్‌ను గమనించే పని లేకుండా ఆటోమేటిక్ ఎస్ఐపీ ద్వారా పెట్టుబడి పెట్టవచ్చు. దీర్ఘకాలంలో భారీ సంపదను సృష్టించడానికి క్రమశిక్షణతో కూడిన పెట్టుబడే సరైన మార్గం.

# టీసీఎస్‌కు అమెరికాలో భారీ షాక్ 1800 కోట్ల జరిమానా






ఉద్యోగుల పరిస్థితి ఏంటి అమెరికాలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కు భారీ న్యాయపరమైన ఎదురుదెబ్బ తగిలింది. ట్రేడ్ సీక్రెట్స్ (వాణిజ్య రహస్యాలు) దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై కంపెనీ దాఖలు చేసిన అప్పీల్‌ను విచారించేందుకు యూఎస్ సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నిర్ణయంతో ఈ ఐటీ దిగ్గజం అదనంగా మరో 70 మిలియన్ డాలర్లను పక్కన పెట్టాల్సి వస్తోంది. ఫలితంగా, టీసీఎస్ చెల్లించాల్సిన మొత్తం జరిమానా భారం 220 మిలియన్ డాలర్లకు చేరింది. ఈ పరిణామం భారత ఐటీ రంగంపై ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను ప్రభావితం చేయవచ్చని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. సుమారు 580 కోట్ల రూపాయల ఈ అదనపు కేటాయింపు కంపెనీ నికర లాభాలపై నేరుగా ప్రభావం చూపనుంది. ఇది 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో ప్రతిబింబించనుంది. ఈ నేపథ్యంలో, ఇన్వెస్టర్లు ఇప్పుడు కంపెనీ 'ఎర్నింగ్స్ పర్ షేర్' లో వచ్చే మార్పులను నిశితంగా గమనిస్తున్నారు. ఈ వన్-టైమ్ ఖర్చు వల్ల స్వల్పకాలంలో స్టాక్ పనితీరు మందగించవచ్చని, కంపెనీల మార్కెట్ స్థిరత్వానికి ఇది ఒక పరీక్ష అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. టీసీఎస్ ఆర్థిక భారం - అసలేమిటీ ఐశజ కేసు? గతంలో కంప్యూటర్ సైన్సెస్ కార్పొరేషన్ (జూజ)గా పిలిచే ఐశజ టెక్నాలజీతో ఈ వివాదం నడుస్తోంది. అమెరికా మార్కెట్లో లైసెన్స్డ్ సాఫ్ట్‌వేర్ రహస్యాలను దుర్వినియోగం చేశారన్నది ప్రధాన ఆరోపణ. తాజా తీర్పుతో ముంబై కేంద్రంగా పనిచేసే టీసీఎస్‌కు సుదీర్ఘ కాలంగా సాగుతున్న ఈ న్యాయపోరాటం ముగిసినట్లయింది. మొత్తంగా కంపెనీ దాదాపు 1,840 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయ స్థాయిలో డేటా గవర్నెన్స్, కఠినమైన నిబంధనల అమలు ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. ప్రభావం చూపే అంశం విలువ (డాలర్లలో) విలువ (రూపాయల్లో) అదనపు కేటాయింపు వి70 మిలియన్లు 587 కోట్లు మొత్తం జరిమానా వి220 మిలియన్లు 1,844 కోట్లు ఆర్థిక ప్రభావ కాలం 27 నికర లాభం తగ్గుదల ఐటీ నియామకాలపై టీసీఎస్ జరిమానా ప్రభావం ఎలా ఉంటుంది? భారీ న్యాయపరమైన జరిమానాలు పడినప్పుడు కంపెనీల అంతర్గత బడ్జెట్‌లు, ఉద్యోగుల ప్రయోజనాలపై ఆ ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీనివల్ల వేరియబుల్ పే తగ్గడం లేదా అప్రైజల్స్ ఆలస్యం కావచ్చని చాలా మంది ఐటీ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అలాగే, ఫ్రెషర్స్ నియామకాలు, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ బడ్జెట్‌పై కూడా ఈ ఏడాది కఠిన ఆంక్షలు ఉండవచ్చు. ఈ పరిస్థితుల్లో యువ ఇంజనీర్లు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , ఆటోమేషన్ వంటి డిమాండ్ ఉన్న రంగాల వైపు తమ దృష్టిని మళ్లిస్తున్నారు. ఇకపై టీసీఎస్ తదుపరి అప్పీళ్లకు వెళ్లకుండా, నిర్ణీత గడువులోగా చెల్లింపుల ప్రక్రియను పూర్తి చేయడంపై దృష్టి పెట్టనుంది. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ కంపెనీలు కూడా తమ రిస్క్ మేనేజ్‌మెంట్‌ను పునఃసమీక్షించుకోవాలని పరిశ్రమ నిపుణులు సూచిస్తున్నారు. ఆర్థికంగా కొంత భారమైనప్పటికీ, గ్లోబల్ టెక్నాలజీ రంగంలో టీసీఎస్ ఇప్పటికీ తిరుగులేని శక్తిగా కొనసాగుతోంది. ఇలాంటి ఆకస్మిక మార్పుల సమయంలో కెరీర్ స్థిరంగా ఉండాలంటే ఉద్యోగులు నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాల్సి ఉంటుంది.



# నిశ్చితార్థం తర్వాత షాకింగ్ ట్విస్ట్.. ప్రియుడితో బ్రేకప్ అయ్యిందా?

టాలీవుడ్, కోలీవుడ్ సినీ వర్గాల్లో ప్రస్తుతం నటి సునయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. గత కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు వార్తల్లో నిలిచిన ఈ హీరోయిన్, ఇప్పుడు తన ప్రియుడితో విడిపోయిందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రాకపోయినా, ఆమె సోషల్ మీడియా ఖాతాల్లో జరిగిన మార్పులు ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చుతున్నాయి. ఇటీవల విడుదలైన కుబేర చిత్రంలో కీలక పాత్ర పోషించి మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన సునయన, గత ఏడాది నుంచి దుబాయ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్తతో ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సినీ వర్గాల్లో కూడా వీరి సంబంధంపై చర్చలు జరిగాయి. అంతేకాకుండా కొద్ది నెలల క్రితం ఆమె సోషల్ మీడియాలో పరోక్షంగా తన నిశ్చితార్థాన్ని ప్రకటించినట్లు భావించారు. అప్పుడు సునయన తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వ్యక్తి చేయి పట్టుకున్న ఫోటోను షేర్ చేస్తూ, త్వరలోనే తన జీవిత భాగస్వామిని పరిచయం చేస్తానంటూ సంకేతాలు ఇచ్చింది. ఆ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శు భాకాంక్షలు తెలిపారు. త్వరలో పెళ్లి వార్త కూడా వినిపిస్తుందని చాలామంది భావించారు. అయితే తాజాగా పరిస్థితి పూర్తిగా మారిపోయినట్లు కనిపిస్తోంది. సునయన తన సోషల్ మీడియా ఖాతాల నుంచి నిశ్చితార్థానికి సంబంధించిన ఫోటోలు, ప్రియుడితో ఉన్న పోస్టులు, సంబంధాన్ని సూచించే పలు చిత్రాలను తొలగించినట్లు నెటిజన్లు గుర్తించారు. దీంతో వీరిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయా? లేక నిజంగానే బ్రేకప్ జరిగిందా? అనే ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాలో సెలబ్రిటీలు తమ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పోస్టులను తొలగించడం తరచుగా చర్చనీయాంశంగా మారుతుంది. ఈ నేపథ్యంలో సునయన కూడా తన సంబంధానికి సంబంధించిన ఫోటోలను డిలీట్ చేయడంతో, పెళ్లికి ముందే ఈ ప్రేమకథకు ముగింపు పడిందని కొందరు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారిక ప్రకటన వచ్చే వరకు ఎలాంటి నిర్ణయానికి రావడం సరైంది కాదని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రచారంపై సునయన స్పందించలేదు. ఆమె మౌనం పాటించడంతోనే ఈ వార్తలు మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. అభిమానులు కూడా అసలు విషయంపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. కన్నడ చిత్రంతో సినీ ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, తెలుగులో పలు చిత్రాల ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యారు. 'కుమార్ వర్సెస్ కుమారి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన సునయన, ఆ తర్వాత '10వ్ర జక్షీఖం', 'మిస్సింగ్', 'వేటాడు వెంటాడు', 'ఎంతవరకు ఈ ప్రేమ' , రాజ రాజ చోర, లత్తి వంటి చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.



## తెరపైకి మరో స్టార్ కిడ్.. రాజ్‌కుమార్ హిరాణీ కొడుకు 'ప్రీతమ్ అండ్ పెడ్రో' ట్రైలర్ రిలీజ్!

ఇటీవలే 'జాలీ ఎల్ఎల్‌బీ 3'తో ప్రేక్షకులను అలరించిన బాలీవుడ్ ప్రముఖ నటుడు అర్షద్ వార్సి, ఇప్పుడు సరికొత్త సైబర్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ప్రీతమ్ అండ్ పెడ్రో' వెబ్ సిరీస్ అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ ట్రైలర్‌లో డిజిటల్ ప్రపంచంలో జరిగే సైబర్ క్రైమ్, కిడ్నాప్ కేసు చుట్టూ తిరుగుతూ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ఒక పోలీస్ ఆఫీసర్, ఒక హ్యాకర్ మధ్య కుదిరిన వింతైన భాగస్వామ్యం, వారిద్దరూ కలిసి చేసే ప్రమాదకరమైన సైబర్ ఛేజింగ్, దీనికి తోడు కామెడీ, సస్పెన్స్, మిస్టరీ కలబోతగా ఈ సిరీస్ రూపొందింది. ఈ సిరీస్‌లో అర్షద్ వార్సి ఒక క్రైమ్ బ్రాంచ్ పోలీస్ ఆఫీసర్ 'పెడ్రో' పాత్రను పోషించారు. పనిష్మెంట్ ట్రాన్స్‌ఫర్‌పై సైబర్ సెల్‌కు వచ్చిన ఆయన, అక్కడ ఒక మినిస్టర్ కొడుకును రక్షించే క్రమంలో 'ప్రీతమ్' అనే యంగ్ హ్యాకర్‌తో కలిసి పనిచేయాల్సి వస్తుంది. ఈ ప్రీతమ్ పాత్రలో ప్రముఖ స్టార్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరాణీ కుమారుడు 'వీర్ హిరాణీ' నటుడిగా బాలీవుడ్‌కు పరిచయమవుతున్నారు. గతంలో 'మున్నాభాయ్ వీదీదీూ' క్లైమాక్స్‌లో సర్ద్యాట్ కొడుకుగా కాసేపు మెరిసిన వీర్, ఇప్పుడు పూర్తిస్థాయి హీరోగా ఎంట్రీ ఇస్తుండటం విశేషం. కాగా, ఈ ఇద్దరినీ ముప్పతిప్పలు పెట్టే ప్రమాదకరమైన సైబర్ క్రిమినల్ పాత్రలో నటుడు విక్రాంత్ మాస్సే కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు అవినాష్ అరుణ్ తెరకెక్కించిన ఈ సిరీస్‌ను రాజ్‌కుమార్ హిరాణీ క్రియేటర్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ ఓటీటీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు.



# 'భ్రమయుగం' దర్శకుడితో పృథ్వీరాజ్ కొత్త చిత్రం.. నిర్మాతగా కరణ్ జోహార్!

ప్రముఖ బాలీవుడ్ నిర్మాత, దర్శకుడు కరణ్ జోహార్ మలయాళ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఆయనకు చెందిన ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ 'ధర్మ ప్రొడక్షన్స్' నిర్మిస్తున్న మొదటి మలయాళ చిత్రాన్ని మంగళవారం అధికారికంగా ప్రకటించారు. రాహుల్ సదాశివన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఒడియన్: ది ఏజ్ ఆఫ్ ఇల్యూజన్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమాలో మాలీవుడ్ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, సీనియర్ నటి మంజు వారియర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కేరళ జానపద కథల్లోని ఒక రూపాన్ని మార్చే శక్తులున్న వ్యక్తి, ఒక శక్తివంతమైన మాతృస్వామ్య కుటుంబంపై పగ తీర్చుకునే నేపథ్యంలో, నిజానికి భ్రమకు మధ్య జరిగే పోరాటంగా ఈ చిత్రం రూపొందనుంది. ధర్మ ప్రొడక్షన్స్ మరియు పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మలయాళంతో పాటు హిందీ, తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో పాన్-ఇండియా లెవెల్లో భారీగా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ సోషల్ మీడియాలో పోస్టర్‌ను పంచుకున్న కరణ్ జోహార్, మలయాళ సినిమా రంగంలోకి అడుగుపెట్టడం గర్వంగా ఉందన్నారు. పృథ్వీరాజ్‌తో కలిసి మరిన్ని ప్రాజెక్ట్స్ చేయబోతున్నామని, దర్శకుడు రాహుల్ సదాశివన్ జానపద కథలను వెన్నులో వణుకు పుట్టించేలా తెరకెక్కించడంలో దిట్ట అని కొనియాడారు. 'భూతకాలం', 'భ్రమయుగం', 'డైస్ ఇరై' వంటి మైండ్ బెండింగ్ హారర్ చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న రాహుల్ సదాశివన్‌కు ఇది కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చిత్రమని చెప్పవచ్చు.

# 'కల్కి 2' లో ఆలియా భట్.. సైలెంట్‌గా షూటింగ్ కూడా పూర్తి చేసిన బాలీవుడ్ బ్యూటీ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన సైన్స్ ఫిక్షన్ వండర్ 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. పురాణాల నేపథ్యంతో తెరకెక్కిన ఈ విజువల్ వండర్‌కు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి దిగ్గజాల నటన ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది. ప్రస్తుతం ఈ భారీ బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'కల్కి-2' కూడా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే 'కల్కి' ఫ్రాంచైజీ నుంచి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సీక్వెల్‌లో బాలీవుడ్ స్టార్ బ్యూటీ ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు సినీ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గతంలో మొదటి భాగంలో నటించిన దీపికా పదుకొనె కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఆలియా భట్ దీపికా పోషించిన 'సుమతి' పాత్రను చేయడం లేదని తెలుస్తుంది. ఈ సినిమాలో వచ్చే ఒక పవర్‌ఫుల్ స్పెషల్ రోల్‌లో ఆమె కనిపించనున్నట్లు సమాచారం. మరింత షాకింగ్ విషయమేమిటంటే.. ఆలియా భట్ ఇప్పటికే తన పాత్రకు సంబంధించిన కొంతమేర షూటింగ్‌ను కూడా సైలెంట్‌గా పూర్తి చేసిందని టాక్. 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ఇప్పటికే తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైన ఆలియా.. ఇప్పుడు ఈ క్రేజీ సైన్స్ ఫిక్షన్ సీక్వెల్‌లో భాగం కావడం సినిమాపై అంచనాలను మరింత పెంచేస్తోంది. ఈ అలియా ఎంట్రీపై త్వరలోనే వైజయంతీ మూవీస్ టీమ్ నుండి అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314